www.ninadam.co.in

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

శనివారం 2 మార్చి 2024 | తెలంగాణ ప్రాంతీయం | పేజీలు : 08

## ఎల్లంపల్లి గోదారొడ్డున

# కొత్త తరహా ఇసుక మాఫియా..!

సాండ్ టాక్స్ పేరుతో ఇసుక ఘరానా మోసం...!!!!

సాయంత్రం 6 దాటిందంటే ట్రాక్టర్ల శబ్దాలతో గోదావరి మారుమోగిపోతుంది.

శాండ్ టాక్స్ ఒకవైపు అక్రమ ఇసుక ఒకవైపు.. చివరగా శాండ్ టాక్స్ ట్రాక్టర్లతో కలిసి బయటికి వెళ్లడం..






**గోదావరిఖని మర్చి 01 (నినాదం న్యూస్):** పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం గోలివాడ నుండి గవర్నమెంట్ ప్రతిష్టత్మకంగా ప్రవేశపెట్టిన సాండ్ టాక్స్ ద్వారా ఇసుక రవాణా చేయాలని నిబంధనలు ఉన్నప్పటికీ అక్రమార్కులు మాత్రం కొత్త తరహాలో ఇసుక రవాణాను ఎంచుకున్నారు. ఈ అక్రమ ఇసుక దారులు గోలివాడ రీచ్ లో సాండ్ టాక్స్ ద్వారా ఇసుక ప్రారంభం అయినప్పుడు అదే సమయంలో ఎల్లంపల్లి గోదావరి ఒడ్డు నుండి అక్రమంగా ఎలాంటి పర్మిషన్లు లేకుండా ఇసుక రవాణా చేస్తున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఈ అక్రమార్కులు ఇసుక రవాణా చేసే దారిలో వందలాది ట్రాక్టర్లు నడిచే క్రమంలో పంటలపై దుమ్ము పడి మేము పంటలు నష్టపోతున్నామని ఎన్నిసార్లు చెప్పినా ఆపట్లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎన్నిసార్లు అధికారులకు చెప్పిన వారు రావడం ఆపడం యధావిధిగా మళ్లీ ప్రారం భించడం ఇదే తంతు జరుగుతుంది. ఈ మధ్యకాలంలో రైతులకు ఇసుక రవాణా దారులతో వాగ్వాదం జరిగినట్టు సమాచారం. ఈ మధ్యకాలంలో పోలీసులు సైతం చాలా ట్రాక్టర్లు పట్టుకొని మైనింగ్ కు రాసినట్టు సమాచారం. పోలీసులు ఎంత గస్తీ కాశి ఎన్ని చర్యలు తీసుకున్న అక్రమార్కులు మాత్రం ఆగడం లేదనిస్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అక్రమ ఇసుకసురులు మాత్రం మాకేంటి ఎంత మంది అధికారులు పట్టుకున్నా పెనాల్టీ కట్టుకొని మరి నడిపిస్తామనే ధీమాతో అక్రమ రవాణా చేస్తున్నారు. ఇకపోతే సాయంత్రం 6 దాటిందంటే చాలు ఇక అక్రమ ఇసుక దారులకి పండగే పండగ వందల కొద్ది ట్రాక్టర్లు గోదావరిలో దిగి తోడేళ్లు తోడినట్టు ఇసుకను తోడేస్తున్నారు . ఇందులో ట్రిస్ట్ ఏంటంటే అక్రమంగా ఇసుక తీసుకొని ఒడ్డుకు రాగానే ట్రాక్టర్లు వెళ్ళటం కోసం ఆ వ్యవసాయదారుడు వీరి దగ్గర వీరి వద్ద ట్రాక్టర్ కి వంద రూపాయలు వసూలు చేస్తున్నట్టు సమాచారం. ఇప్పటికైనా అధికారులు కట్టి చర్యలు తీసుకొని ఈ అక్రమ ఇసుకకు అడ్డుకట్ట వేయాలని రైతులు స్థానికులు కోరుతున్నారు.




### అభయహస్తం కింద అమలు చేస్తున్న

# సంక్షేమ పథకాలు

**అర్హులైన ప్రతి ఒక్కరికి లబ్ది చేకూరేలా చర్యలు**

**రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంత కుమారి**

10లో

**నల్గొండ బ్యూరో, మార్చి 1(నినాదం న్యూస్ ):** రాష్ట్ర ప్రభుత్వం అభయహస్తం కింద అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికి లబ్ది చేకూరేలా కృషి చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఏ.శాంతికుమారి జిల్లా కలెక్టర్లకు సూచించారు. శుక్రవారం నాడు ఆమె డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ రవిగుప్తా, రాష్ట్ర ఉన్నత అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లు, పోలీసు సూపరింటెండెంట్లతో ప్రజాపాలన సేవా కేంద్రాల ఏర్పాటు, వాటి పనితీరు, అలాగే ఇంటర్మీడియట్, పదవ తరగతి పరీక్షల నిర్వహణపై సమీక్ష నిర్వహించారు.

## ప్రాణం విలువ

# ఒక రిబ్బన్..!

### ప్రజల ప్రాణాలతోనే చెలగాట మా....?

- రోడ్డుపక్క బావులకు కట్టిన రిబ్బన్లు ప్రమాదాన్ని ఆపగలవా ?
- ప్రజల ప్రయాణికుల ప్రాణాలు లెక్కచేయరా ...!
- ప్రమాదం జరిగితేనే తప్ప స్పందించని ఆర్అండ్ బి మొండివైఖరి...
- బావులకు అడ్డుగోడలు కట్టడానికి నిధులు లేవా ?
- బావులకు అడ్డుగోడలు నిర్మించి ప్రజల ప్రాణాలు కాపాడండి...



**ఆర్మూర్, మార్చ్ 1 (నినాదం న్యూస్):** ఆర్మూర్, ఆర్మూర్ డివిజన్ కేంద్రం నుండి ఆలూరు, నందిపేట్, మాక్లూర్, మండలాలకు నిత్యం వందల సంఖ్యలో ఆటోలు బస్సులు కార్లు ద్విచక్ర వాహనాలు ప్రతిరోజు ఆ రోడ్డు మార్గాన నడుస్తూనే ఉంటాయి. ప్రధాన రోడ్డుకు ఒక మీటరు దూరంలోనే భయంకరమైన లోతు గల బావులు ఉన్నాయి. ఆ బావుల కు అడ్డుగా ముళ్ళ పొదలే ఉన్నాయి.ఆ మార్గం గుండా వెళ్లే ప్రయాణికులకు దగ్గర దాకా వెళ్తే తప్ప ఆ బావుల సంగతి తెలియని పరిస్థితి అలాంటిది నినాదం పత్రిక ప్రజల ప్రాణాలు కాపాడడానికి వార్తలను సేకరించి ప్రచురించినప్పటికీ ఎలాంటి స్పందన ఆర్ అండ్ బి అధికారులకు కలగడం లేదు ఇంతటి నిర్లక్ష్యం ఎందుకో అర్థం కావడం లేదు ఇప్పటికైనా స్పందించి ఆ బావులకు అడ్డుగోడలు నిర్మిస్తే ప్రమాదం జరగకుండా ఆపగలవచ్చు ఆ బావులకు కట్టిన రిబ్బన్లు ప్రమాదాన్ని ఆపగలవా ప్రజల ప్రయాణికుల ప్రాణాలను లెక్కచేయరా. ప్రజల ప్రయాణికుల ప్రాణాల విలువ ఒక రిబ్బన్ నా ప్రయాణికుల ప్రాణాలతోనే చెలగాడమా. బావులకు అడ్డుగా గోడల నిర్మాణానికి నిధులు లేవా ? ఆ బావుల్లో పడి చనిపోతేనే స్పందిస్తారా. ప్రమాదం జరగకముందే మీ మొండి వైఖరిని వీడి ఆర్ అండ్ బి అధికారులు స్పందించి బావులకు అడ్డు గోడల నిర్మాణం చేపట్టాలని ప్రజలు ప్రయాణికులు కోరుతున్నారు.



ప్రధాన ఉపాధ్యాయ అసోసియేషన్ ఆధ్వర్యంలో

## సీఎం రేవంత్ రెడ్డికి పాలాభిషేకం



**ఆదిలాబాద్, మార్చ్ 1(నినాదం న్యూస్):** తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉద్యోగ ఉపాధ్యాయులకు ప్రతి నెల 1 వ తేదీన జీతాలు ఇవ్వడాన్నికిగాను హర్షం వ్యక్తం చేస్తూ శుక్రవారం అదిలాబాద్ జిల్లా హెడ్ మాస్టర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వారి పాఠశాల జెడ్ పి ఎస్ ఎస్ పీఎస్ ఎస్ పెండల్వాడ ప్రభుత్వ పాఠశాలలో పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమం లో పలువురు పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రాష్ట్ర అభివృద్ధి సీఎం రేవంత్ రెడ్డితోనే సాధ్యం



**మహేశ్వరం, మార్చి 1 ( నినాదం న్యూస్):** అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి అభివృద్ధి తెలంగాణ రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి తోనే సాధ్యమని ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ఆదేశం మేరకు ఎన్ ఎస్ యు ఐ నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు రామావత్ సంతోష్ అన్నారు. శుక్రవారం నగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గంలో ఎన్ ఎస్ యు ఐ ఆధ్వర్యంలో రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికల సమయంలో చెప్పిన మాట నిలబెట్టుకున్న మెగా డీఎస్సీ నోటిఫికేషన్ ఏర్పాటు చేయడంతో అచ్చంపేట స్టడీ హాల్ విద్యార్థులకు మిఠాయిలు పంచుకుంటూ కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. ఆయన మాట్లాడుతూ...గత టిఆర్ఎస్ ప్రభుత్వం హాయంలో పది సంవత్సరాల నుండి డీఎస్సీ ని విడుదల చేయకుండా నిరుద్యోగులతో చెలగాటం మాడిన టిఆర్ఎస్ ప్రభుత్వం మని ఆవేదన వ్యక్తం చేశారు. యువత ఉజ్వల భవిష్యత్తు సమాజ అభివృద్ధి సీఎం రేవంత్ రెడ్డి తోనే సాధ్యమన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో ఎంపీ, ఎమ్మెల్యే, పిఏలు నిరుపేదలను పట్టించుకోవడం లేదన్నారు.జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అచ్చంపేట శాసనసభ్యులు డాక్టర్ వంశీకృష్ణ, ఎన్ఎస్ యు ఐ రాష్ట్ర అధ్యక్షులు ఎమ్మెల్సీ బల్మూరు వెంకట్, జిల్లా ఎమ్మెల్యేల, మంత్రి, నాగర్ కర్నూల్ జిల్లా విద్యార్థుల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి లడ్డు యాదవ్, తాలూకా ప్రధాన కార్యదర్శి సోహెల్, అచ్చంపేట మండల అధ్యక్షులు వినోద్, అచ్చంపేట టౌన్ అధ్యక్షులు ఈశ్వర్ లాల్, యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ గోవింద్ సింగ్, యువత విద్యార్థులు పాల్గొన్నారు.

## గృహ జ్యోతి లబ్ధిదారులకు జీరో బిల్లులు అందజేత



**మునగాల,మార్చి1(నినాదం న్యూస్) :** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గృహజ్యోతి పథకం కింద 200 యూనిట్ల మేరకు ఉచిత విద్యుత్ జీరో బిల్లులను మునగాలలో శుక్రవారం లబ్ధిదారులకు అధికారులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... గృహ జ్యోతి పథకానికి ఇంకా ఎవరైనా దరఖాస్తు చేసుకొని వారు ఉంటే, నేరుగా మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో తమ దరఖాస్తులను సమర్పించి, ప్రభుత్వం కల్పిస్తున్న ఈ ప్రయోజనాన్ని పొందాలని వారు సూచించారు. ఈ పంపిణీ కార్యక్రమంలో లైన్ మెన్,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మా కళాశాల విద్యార్థులను చూసుకోండి
# మీ కళాశాల విద్యార్థులను చూసుకుంటాం

**ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాలు లోపయుక్త ఒప్పందం**
**విచ్చలవిడిగా మాస్ కాపీ కి పాల్పడుతున్నారని ఆరోపణలు**
**ప్రైవేట్ కళాశాల యజమాన్యాలు విద్యార్థులతో దాడులకు పూరీగొలపుతున్న వైనం**






**బోథ్, మార్చ్ (నినాదం న్యూస్ )**ఏజెన్సీ లో ప్రవైట్ కాలేజీ ల సిండికేట్ పరీక్షలకు కేర్ అఫ్ చిరునామా గా నిలుస్తున్నాయని ఆరోపణలు వెళువెత్తుతున్నాయి. గత ఏడాది ఇచ్చోడా మండలకేంద్రంలో గల ఓ ప్రవేయిట్ కళాశాలలో కొందరు పరీక్ష పేపర్ ను లీక్ చేసిన ఘటన లు ఉన్నాయి. ఇక్కడ శరమాములే సంబదించిన అధికారులు, పర్యావెక్షణ నిర్వహించడం కూడా మాములు గానే చేస్తారనే అపవాదు వుంది. ముఖ్యం గా కొన్ని కళాశాలలో తగినంత బోధకులు లేకపోవడం స్కాలర్షిప్ ద్వారానే విద్యార్థులను చదివించడం, నిరుపేద విద్యార్థులను ఆశ్రయంగా చేసుకుని కళాశాల యజమాన్యాలు ఉన్నతమైన భావాలతో కూడిన చదువు నేర్పించకపోవడం తో విద్యార్థుల జీవితాన్ని ఆగమాగం చేస్తున్నాయని పలువురు విద్యార్థి లోకం పేర్కొంటుంది. తెలంగాణ రాష్ట్రంలోని ఆదిలాబాద్ జిల్లా అయిన ఇచ్చోడా,బోథ్, మండల కేంద్రాల్లోనీ కళాశాల యజమాన్యాలు లోపాయుక్త ఒప్పందం కుదుర్చుకొని ఆ విద్యార్థులను చూసుకోండి మీరు మీ విద్యార్థులను మేము చూసుకుంటాము అనే విధముగా పరీక్షలు నిర్వహిస్తూ కళాశాల యజమాన్యాలు పబ్బం కట్టుకుంటున్నాయి. పరీక్షా కేంద్రాల వద్ద గట్టినిగా ఉండాల్సిన అధికారులు అటువైపు కన్నెత్తి కూడా చూడకుండా ఉంటున్నారని స్థానికులు పేర్కొంటున్నారు. గతం లో సిట్టింగ్ స్క్వాడ్ బృందంపై మాస్ కాపింకు పాల్పడుతూ పట్టుబడ్డ విద్యార్థులు కొందరు రాళ్లతో దాడులు చేసే కార్ అద్దాలను ధ్వంసం చేసిన సంఘటనలు ఇచ్చోడ మండల కేంద్రంలో ఉన్నాయి. ప్రైవేట్ కళాశాల యాజమాన్యాలు అమాయకులు అయినా విద్యార్థుల ను వాడుకొని ఈ దాడులు చేపించారని ఆరోపణలు వున్నాయి. రాష్ట్రం లోనే విచ్చలవిడిగా మాస్ కాపీంగ్ గతంలో మాస్ కాపింగ్ పాల్పడుతూ పట్టభద్ద విద్యార్థులు సిట్టింగ్ కార్డ్ బృందంపై కొందరు విద్యార్థులు దాడులు చేసిన ఘటన లు ఉన్నాయి. ఈ ప్రాంతం లో పరీక్షలు నిర్వహిస్తున్న కేంద్రాలలో కూతవేటు దూరలో జిరాక్స్ సెంటర్ లు తెరచి ఉంచుతున్న పట్టింపు చర్యలు శూన్యం. కొందరు కళాశాల యాజమాన్యలు ప్రవైట్ వ్యక్తులు పెట్టి మరి మాస్ కాపీ చిట్టీలు సరాసరి పరీక్ష కేంద్రాలలో ఇచ్చి వస్తుంటారు.ఇది ఇక్కడ దుస్థితి. ఏంచేసినా రిజల్ట్ మాత్రం కావలి ఈ యాజమాన్యలకు నాణ్యమైన చదువులు చెబుతాం అంటూ విద్యార్థుల తల్లిదండ్రులు లతో బురిడీ మాటలు అల్లుతు పిల్లలజీవితాలతో చెలగాటం ఆడుతున్నారు. కొన్ని యాజమాన్యలకు స్థానిక నేతలు అండదండలు పుష్కళంగా ఉండటం వీరి చదువుల వ్యాపారం మూడు పువ్వులు అరుకాయలుగా సాగుతుంది. ఇక్కడ కొన్ని కళాశాలలో టీచింగ్ తరగతులు విద్యార్థులకు ఉండవు కేవలం వారి స్కాలర్షిప్, పరీక్షలు కోసమే తరగతులు నిర్వహిస్తున్నట్టు పై పై మెర్గులు దిద్దు తున్నారు. ఇలాంటి కళాశాలలో విద్యార్థులు జీవితం, భవిష్యత్ ఇసుకమీద కట్టిన మేడలా కొద్దిపాటి గాలికి కూలి పోతాయని పలువురు విద్యార్థులు తల్లి దండ్రులు పేర్కొంటున్నారు.

## గ్రామ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలి

**-చిన్నఓదాల కాంగ్రెస్ పార్టీ నాయకులు**

**మంథని మార్చి 1 (నినాదం న్యూస్):** మంథని మండలంలోని చిన్న ఓదాల గ్రామంలో పలు అభివృద్ధి పనులకు నిధులు మంజూరి చేయాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఐ.టి.పరిశ్రమలు,శాసన సభా వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబును కోరారు.గ్రామంలో రోడ్లు సరిగ్గా లేక వర్షా కాలంలో ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని వారు మంత్రి దృష్టికి తీసుకెళ్లారు.గత కొన్ని సంవత్సరాల నుండి శ్రీరాములపల్లిలో వర్షాకాలం రోడ్లు భయంకరమైన బురద మాయంగా మారి ఆవులు,గేదెలు తో పాటు ప్రజులు తీవ్ర ఇబ్బం దులు పడుతున్నారని వారు తెలిపారు.అలాగే గ్రామంలోని వివిధ వార్డులలో సీసీ రోడ్లు, మెటల్ రోడ్లు,అంగన్ వాడి భవనాలు నిర్మాణం చేసేందుకు నిధులు మంజూరు చేయాలని గురువారం వారు మంత్రి శ్రీధర్ బాబును కోరినట్లు పేర్కొన్నారు. మంత్రి సానుకూలంగా స్పందించి నిధులు మంజూరు చేసి అభివృద్ధి చేస్తామని హామీ ఇవ్వడంతో చిన్నఓదాల, శ్రీరాములపల్లి గ్రామ ప్రజలు మంత్రి శ్రీధర్ బాబుకు కృతజ్ఞతలు తెలిపారు.



## కాంగ్రెస్ పార్టీ అధికారం వచ్చింది
# అడెల్లి పోచమ్మ మొక్కు తీరింది

**కరీంనగర్, మార్చి 1(నినాదం న్యూస్ )** అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారం సాధించిన సందర్భంగా అడెల్లి పోచమ్మ తల్లి కి ప్రత్యేక మొక్కులు చెలించిన కిసాన్ మిత్రమండలి సభ్యులు. గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారం సాధించాలని, రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి కావాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు, రేవంత్ రెడ్డి అభిమానులు, కిసాన్ మిత్ర మండలి సభ్యులు గత ఏప్రిల్ మాసంలో నిర్మల్ జిల్లా సారంగపూర్ మండల కేంద్రం అడెల్లి గ్రామంలోని ఎంతగానో ప్రసిద్ధిగాంచిన శ్రీ మహా పోచమ్మ దేవస్థానం పోచమ్మ తల్లిని దర్శించుకుని నాడు మొక్కిన మొక్కులను అమ్మవారికి అప్పగించి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. ఈ



సందర్భంగా కిసాన్ మిత్ర మండలి నాయకుడు సిరిపురం నాగప్రసాద్ మాట్లాడుతూ అడెల్లి పోచమ్మ తల్లి దివ్య ఆశీర్వాదంతో కాంగ్రెస్ పార్టీ రాష్ట్రం లో అధికారం సాధించి రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అవ్వడం చాలా సంతోషంగా ఉందని, రాబోతున్న పోతున్న పార్లమెంట్ ఎన్నికల్లో కూడా దేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారం సాధించి రాహుల్ గాంధీ ప్రధానమంత్రిగా నిలవాలని అమ్మ వారిని కోరుకోవడం జరిగిందని తెలిపారు. ఇంత చక్కని పవిత్రమైన కార్యక్రమంలో తనతో పాటు పాల్గొన్న కిసాన్ మిత్రమండలి సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమం లో కిసాన్ మిత్ర మండలి సభ్యులు రాజేశం, సుధాకర్, సంపత్, కిరణ్, మనోహర్, రాజు, అంజయ్య, రాజ్ కుమార్, బాబు, సంపత్ కుమార్, సురేష్, సంతోష్, సంపత్ కుమార్, పాల్గొని దైవ దర్శనంలో భాగ్యస్వాములు అయ్యారు.

# ఎల్ఎస్‌సిఎస్ చైర్మన్ తీగల లింగారెడ్డిపై అవిశ్వాస తీర్మానం

## అవినీతిని నిలదీయడమే నేను చేసిన తప్పు

**మెట్ పల్లి , మార్చ్ 1, (నినాదం ప్రతినిధి):** పట్టణంలోని విశాల సహకార సంఘంలో శుక్రవారం అవిశ్వాస తీర్మానం చేపట్టారు. ఈ సందర్భంగా ఎల్ ఎస్ సి ఎస్ చైర్మన్ మాట్లాడుతూ, నాపై కొంత మంది డైరెక్టర్లు సభ్యులు చేస్తున్న తప్పులను ఎత్తి చూపించడం పై అవిశ్వాస తీర్మానం చేశారని, అతను చెప్పుకొచ్చారు, చెర్లపెల్లి హన్మండ్ల గౌడ్ మోరపు జలంధర్ అనే బినామీ పేరుతో 2015లో దాదాపు 6 లక్షలు తీసుకున్నాడని, ఇప్పటి వరకు అసలు కానీ. వడ్డీ కానీ చెల్లించలేదని, మొత్తం 15 లక్షలు అయ్యాయని, నేనూ దానికి నా పైనున్న అధికారుల నోటీసులు పంపించడం జరిగింది. అలాగే అల్లకొండ శ్రీకాంత్ ధనలక్ష్మి లోన్ రూపంలో 2013 సంవత్సరంలో 50 వేలు తీసుకున్నాడు, మొత్తం 1.25 లక్షలు అయ్యాయని, జోగినిపెల్లి రాజేందర్ 2013 లో 1.31 లక్షలు అయ్యాయని డబ్బులు కట్టాలని వీరందరికీ నోటీసులు జారీ చేయించానన్న ఉద్దేశంతో



కక్షపూరితంగా నాపై అవిశ్వాస తీర్మానం పెట్టడం జరిగిందని ఎల్ ఎస్ సి ఎస్ చైర్మన్ చెప్పుకొచ్చారు. దానికి నేను హైకోర్టును ఆశ్రయించి సంబంధిత పత్రాలు తీసుకువచ్చి డి సి ఓ కు ఇవ్వడం జరిగింది. అంతేకాకుండా రైతుల కోసం పనిచేసే సొసైటీకి ఎంతటి వారైనా సరే అన్యాయం చేసిన ప్రతి ఒక్కరికి బుద్ధి చెప్పే వరకు చైర్మన్ పదవి నుండి తప్పుకోనని పత్రిక ముఖంగా చెప్పారు, నేను ఉన్నటువంటి నాలుగు సంవత్సరాలలో సొసైటీకి అవకతవకలు జరిగినట్లయితే ఇప్పుడు ఉన్నటువంటి డైరెక్టర్లు నిరూపిస్తే నాపై అవిశ్వాసం పెట్టే అవసరమే లేదని నేనే రాజీనామా పత్రం రాసి చైర్మన్ పదవిని వదులుకుంటానని పత్రిక ముఖంగా తెలియజేశరు లిడి సి ఓ వివరణ విశాల సహకార సంఘం డి సి ఓ సత్యనారాయణ మాట్లాడుతూ, సహకార సంఘం అధ్యక్షుడు తీగల లింగారెడ్డి పైన ఫిబ్రవరి 12 న అవిశ్వాస తీర్మానం చేయాలని సహకార సంఘం సభ్యులు నోటీసులు ఇవ్వడం జరిగిందని, మార్చి 1 న అవిశ్వాస తీర్మానంపై 8 మంది సభ్యులకు నోటీసులు ఇవ్వడం జరిగిందని, అందులో భాగంగా శుక్రవారం అవిశ్వాస తీర్మానం చేయడం జరిగిందని, ఈ అవిశ్వాస తీర్మానంపై తీగల లింగారెడ్డి హైకోర్టును ఆశ్రయించడంతో ఈ అవిశ్వాసం తీర్మానం ప్రక్రియను పూర్తి చేసి సీల్డ్ కవర్ లో హైకోర్టుకు పంపించడం జరుగుతుందని డి సి ఓ సత్యనారాయణ తెలిపారు.

# బీఎస్‌పి ఎంపీ టికెట్ కావాలని వినతి పత్రం ఇచ్చిన హర్ష..

## బి ఎస్ పి పార్టీ అధ్యక్షులు ప్రవీణ్ కుమార్ కి వినతి పత్రం అందజేసిన హర్ష

**గోదావరిఖని మార్చి 01 (నినాదం న్యూస్):** సామాజిక కార్యకర్తగా కొనసాగుతున్న దళిత యువకుడినైనా నాకు బీఎస్పీ పార్టీ నుండి పెద్దపల్లి పార్లమెంట్ టికెట్ ఇప్పించగలరని బిఎస్పి అధ్యక్షులు ప్రవీణ్ కుమార్ కు వినతి పత్రం అందించిన హర్ష, ఆర్ష ఫౌండేషన్ వ్యవస్థాపకులు హర్ష మాట్లాడుతు పై విషయాన్ని పురస్కరించుకుని తమరికి మనవి చేయునది ఏమనగా నేను బూడిద హర్ష, ఆర్షఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు, హనుమాన్ నగర్, గోదావరిఖని లొ నేను గత 5 సంవత్సరాలుగా సామాజిక సేవా కార్యక్రమాలు నా వంతు చేస్తూ ఆర్ష ఫౌండేషన్ను స్థాపించడం జరిగింది. ఈ సంఘం ద్వారా నాకు అనాథలకు అన్నదానం



చేయడం, యువకులను క్రీడల్లో ప్రోత్సహించేందుకుపలు టోర్నమెంట్లను నిర్వహించడం జరిగింది. ఈ నేపథ్యంలో నేను నా సేవలను మరింత విస్తరించాలనిభావిస్తున్నాను. ఇందుకు నేను ప్రజా ప్రతినిధిగా ఎన్నికైతే అన్నీ రకాలుగా అనుకూలంగా ఉంటుందని భావిస్తున్నాను. సామాజికంగా రాజకీయాల్లో ప్రాధాన్యత కల్పిస్తున్న బీఎస్పీ పార్టీ నుంచి అయితే బాగుంటుందనిభావిస్తున్నాను. నేను మాదిగ (ఎస్సీ) సామాజిక వర్గానికి చెందిన యువకుడిని, ప్రస్తుతం నేను డిగ్రీ పూర్తి చేసిఎల్ఎల్బీ చదువుతున్నాను. నేను బీఎస్పీ పార్టీ నుంచి పెద్దపల్లి పార్లమెంట్ టికెట్ ఆశించడానికి అర్హత ఉందని భావిస్తున్నాను. కావున నా యందు దయతలచి ఎస్సీ సామాజికవర్గానికి చెందిన నాకు మరిన్ని ప్రజా సేవా కార్యక్రమాల నిర్వహణ కోసం నాకు బీఎస్పీ పార్టీ నుంచి పెద్దపల్లి పార్లమెంట్ టికెట్ ఇప్పించగలరని సవినయముగా కోరుతున్నానని అన్నారు.

# అంబేద్కర్ సంఘం కరపత్రం ఆవిష్కరణ.

## బలోపేతం దిశగా అంబేద్కర్ సంఘం.



**భీమదేవరపల్లి మార్చి 1 (నినాదం న్యూస్):** అంబేద్కర్ సంఘం బలోపేతం కోసం గ్రామ కమిటీల నిర్మాణం చేపట్టినట్లు తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి తూముల సదానందం తెలిపారు. శుక్రవారం హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ములుకనూరు అంబేద్కర్ చౌరస్తాలో గ్రామ కమిటీల నిర్మాణంపై కరపత్రం విడుదల చేసారు. ఈ సందర్భంగా సదానందం మాట్లాడుతూ మండలంలో రెండు యూనిట్లుగా విభజించి 22 గ్రామాల్లో సభ్యత్వాలు, కమిటీలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈనెల 4వరకు ప్రచారం, సభ్యత్వాలు 5న మల్లారం గ్రామ కమిటీల నిర్మాణంతో మొదలై 28న గట్లన్సుంగాపూర్ గ్రామ కమిటీ నియామకంతో పూర్తిచేస్తామన్నారు. తదనంతరం మండల కమిటీ నిర్మాణం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్లు బొల్లంపెల్లి రాజు, ఎల్లూరీ ప్రేమ్రాజ్, కో కన్వీనర్లు కొమ్ముల రవీందర్, గడిపే అరుణ్, సిద్ధమల్ల వెంకటేష్, డాట్ల రాజు, దళిత నాయకులు మాట్ల వెంకటస్వామి, తాడూరీ చిరంజీవి. మాడుగు ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

## ముక్తేశ్వర స్వామిని

# దర్శించుకున్న ఎమ్మెల్యే



**జగిత్యాల, మార్చి 10(నినాదం న్యూస్ )**మహదేవ్ పూర్ మండలం కాళేశ్వరంలో కొలువైన కాళేశ్వర ముక్తేశ్వర స్వామి వారిని శుక్రవారం జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ జగిత్యాల జెడ్పీ చైర్ పర్సన్ దావ వసంతసురేష్ , రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపు రెడ్డి దర్శించుకొని గర్భాలయంలో స్వామివారికి అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు శేష వస్త్రాలతో సన్మానించి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం బి అర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీష్ రావు,బి అర్ ఎస్ పార్టీ ఎమ్మెల్యే లు, నాయకులు, ఇంజనీర్ లతో కలిసి మేడిగడ్డ ను సందర్శించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ నాగం భూమయ్య, మున్సిపల్ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్,కౌన్సిలర్ అవారి శివకేసరి బాబు,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నాగేశ్వర్ రావు,నాయకులు సమిండ్ల శ్రీనివాస్, మహేందర్ తదితరులు ఉన్నారు.

## మునగాలకు చేరుకున్న

# బిజెపి విజయ సంకల్ప యాత్ర



**మునగాల,మార్చి1 (నినాదం న్యూస్)**సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా బిజెపి పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బిజెపి విజయ సంకల్ప యాత్ర శుక్రవారం మునగాల మండలనికి చేరుకుంది. ఈ కార్యక్రమంలో బిజెపి మునగాల మండల పార్టీ అధ్యక్షులు భద్రం రాజు కృష్ణ ప్రసాద్ ముఖ్య నాయకులు బొబ్బ భాగ్యారెడ్డి బృందానికి స్వాగతం పలికారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమాన్ని ఉద్దేశించి బిజెపి జిల్లా అధ్యక్షులు బొబ్బ భాగ్యారెడ్డి మాట్లాడుతూ.... దేశంలో మరోసారి నరేంద్ర మోడీ ప్రధాని కాబోతున్నారని వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో బిజెపి పార్టీకి 400 పైగా సీట్లు రావడం ఖాయమని మోదీని ఆపే శక్తి దేశంలో ఏ పార్టీకి లేదని ఆమె ధీమా వ్యక్తం చేశారు. మరోవైపు ఇండియా కూటమే రాహుల్ గాంధీని ప్రధాని అభ్యర్థిగా అంగీకరించడం లేదని, రాష్ట్రంలో కూడా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఆరు గ్యారంటీల అమలుపై పూర్తిగా విఫలం అయిందని వారన్నారు. భారతదేశం వికసించే భారత్ కావాలంటే దేశం మరింత అభివృద్ధి చెందేందుకు మరోసారి మోదీ ప్రధాని కావాల్సిందే అని ప్రజలంతా వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో బిజెపికి తమ మద్దతును తెలిపి ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించి కేంద్రంలో బిజెపి ప్రభుత్వం వచ్చేందుకు కృషి చేయాలని వారు ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి మునగాల మండల పార్టీ ప్రధాన కార్యదర్శులు రణబోతు శ్రీనివాసరెడ్డి,వేముల వీరబాబు, యూత్ అధ్యక్షుడు పనస కోటేష్, ఓబిసి అధ్యక్షుడు దాసరి మధు, రేపాల బూత్ అధ్యక్షుడు గండు కృష్ణ మూర్తి, నారాయణ గూడెం బూత్ అధ్యక్షుడు బెల్లంకొండ గోపి, మెడిసినమెట్ల వెంకటేష్, బాదే అంజి, కాసర్ల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# క్రీడా రంగానికి అధిక ప్రాధాన్యత

## డైరెక్టర్ సంజీవ్ కుమార్, ప్రిన్సిపల్ కృష్ణప్రియ..
## ఆకట్టుకున్న అన్యువల్ స్పోర్ట్స్ మీట్



**సుల్తానాబాద్, మార్చ్ 1 (నినాదం న్యూస్ ):** ఇండియన్ పబ్లిక్ పాఠశాలలో క్రీడా రంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని గ్రామీణ క్రీడాకా రులు సైతం రాష్ట్రస్థాయిలో రాణిస్తున్నారని పాఠశాల డైరెక్టర్ మాటేటి సంజీవ్ కుమార్ ప్రిన్సిప ల్ కృష్ణప్రియ స్పష్టం చేశారు. ఈ మేరకు మండల కేంద్రంలోని ఇండియన్పబ్లిక్ పాఠశాలలో అన్యు వల్ స్పోర్ట్స్ మీట్ ను ప్రారంభించారు. విద్యార్థులకు కబడ్డీ, కోకో,వాలీబాల్,రన్నింగ్ డాడ్జుబాల్, స్కిప్పింగ్, మొదలైన క్రీడలను నిర్వహించా రు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడల ద్వారా మానసిక ఉల్లోసం, ప్రశాంతత లభిస్తుం దని ప్రతి ఒక్క విద్యార్థి క్రీడలపైఆసక్తి పెంచుకో వాలని అన్నారు. అదేవిధంగా విద్యార్థుల తల్లి దండ్రులకు కూడా వివిధ ఆటల పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వ్యాయామ ఉపాధ్యాయులు,తల్లిదండ్రులు, వి ద్యార్థులు పాల్గొన్నారు..



## జాతీయ అస్ట్రోనమీ సైన్స్ ఒలంపియాడ్లో అల్ఫోర్స్ విద్యారులకు బంగారు పతకాలు




**కరీంనగర్, మార్చి 1(నినాదం న్యూస్ ):** విద్యార్థులకు పోటి పరీక్షల పట్ల ఆసక్తి కల్గించాలని విజయం పొందేటట్లుగా ప్రోత్సాహం అందించాలని తద్వారా వారు వివిధ అంశాలలో నిపుణు లు అవుతారని అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డావి.నరేందర్ రెడ్డి స్థానిక కొత్తపల్లి లోని ఆల్ఫోర్స్ ఇటెక్నో స్కూల్లో ఏర్పాటు చేసినటువంటి విద్యార్థుల అభినందన సభకు ముఖ్య అతిథిగా హాజరై వారు మాట్లాడారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, విద్యా ర్థులకు అస్త్రోనమి సైన్స్ పట్ల అవగాహన కల్పించడమే కాకుండా సంబంధిత విషయాలను తెలియజేయడం ద్వారా పట్టు సాధించవ చ్చని చెప్పారు. విద్యార్థులకు ప్రాథమికంగా వివిధ అంశాల పట్ల పట్టు సాధించేవిధంగా ప్రేరేపించాలని భారతదేశ శ్రీనివాస రామాను జన్ , ఆర్యభట్ట తదితరుల నుంచి స్ఫూర్తిని పొంది నూతన ఆవిష్కర ణలకు ప్రేరణ కల్పించాలని కోరారు. విద్యార్థులకు తరగతిగదుల్లో ప్రతి అంశం గురించి చాలా అవగాహన కల్పిస్తామని విషయాలను తెలియపర్చడం జరుగుతుందని చెప్పారు. పాఠశాలలో ఇచ్చిన ప్రోత్సా హంతో వివిద పోటీ పరీక్షలకు ఎంపిక చేస్తామని చెప్పారు. ఈ క్రమంలో ఇటీవల కాలంలో ప్రముఖ పోటీ పరీక్షల సంస్థ వారైన నవార్స్ ఎడ్యుటెక్ వారు నిర్వహించిన అష్టనావి సైన్స్ మ్యాథ్స్ ఒలంపియాడ్ లో పాఠశాలకు చెందిన కె. సుచిత్ రెడ్డి, 5 వ తరగతి ఎస్.పి.క్రిష్ణ చైతన్యచ, 6 వ తరగతిలు మొదటి దశలో చాలా అద్భు తంగా రాణించారని రెండవ దశకు కూడా ఎంపికైనారని హార్షం వ్యక్తం చేవారు.ఇద్దరు విజేతలకు పుష్పగుచ్చాలను అందజేసి భవిష్య త్తులో మరిన్ని అద్భుత విజయాలను సాధించాలని శుభాబినందనలు తెలియజేశారు.ఈ సమావేశంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## కృషి విజ్ఞానకేంద్రానికి శ్రీపాదరావు పేరు పెట్టాలని రైతుల వినతి



**రామగిరి మార్చి 1 (నినాదం న్యూస్):** రామగిరి మండలం లోని రత్నపూర్ గ్రామ రైతులు కృషి విజ్ఞానకేంద్రానికి శ్రీపాద రావు పేరుగా మార్చాలని వైస్ ఛాన్సలర్ నిరాజ ప్రభాకర్ కి కండె పొశం తో కలిసి రైతులు వినతి పత్రం అందించారు. దుద్దిల్ల. శ్రీపాద రావు 1935 సంవత్సరమలో మార్చి 2 న కాటారం మండల ధన్వాడ గ్రామానికి చెందినా మౌళి పటేల్ రాధాకిష్టయ్య, కమలా బాయి దంపతులకు జన్మించాడు. తండ్రి మరణాంతరం స్వంత ఊరికి వచ్చిన శ్రీపాద వ్యవసాయమే వృత్తిగా చేసుకొని, గ్రామంలోనే ఉన్నాడు. పెద్దపల్లి రైతాంగానికి ఎనలేని సేవలను అందించడం జరిగినది. శ్రీపాద రావు శాసన సభ్యులుగా వున్నప్పుడు ఈ ప్రాంత రైతుల అభిరుద్ధి కోసం పాటుపడ్డారు , వ్యవసాయ పరిజ్ఞాన సంస్థ ఏర్పాటు చేయాలని చాలా ఆకాంక్షించారు. దీనిని దృష్టిలో వుంచుకొని మంత్రి దుద్దిల్ల.శ్రీధర్ బాబు కృషి విజ్ఞానకేంద్రం రామగిరి ఖిల ఏర్పాటునకు మొదటినుంచి చాలా కృషి చేయడం జరిగింది. అందువలన కృషి విజ్ఞానకేంద్రానికి శ్రీపాద రావు పేరు పెట్టాలని ఈ ప్రాంత రైతులు కోరుతున్నారు..

## టియుటిఎఫ్ కాగజ్నగర్ మండల, పట్టణ శాఖల కార్యవర్గాలు ఎన్నిక



**సిర్పూర్, మార్చి 01(నినాదం న్యూస్):** నియోజకవర్గంలోని కాగజ్నగర్ స్థానిక పెట్రోల్ పంప్ ఉన్నత పాఠశాలలో మండల, పట్టణ శాఖల నూతన కార్యవర్గం ఎన్నికలను టియుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు శాంతి కుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. కాగజ్నగర్ టియుటిఎఫ్ మండల శాఖ గౌరవ అధ్యక్షులుగా దామోదర్, అధ్యక్షులుగా భగవాన్, సహాధ్యక్షులుగా లక్ష్మినారాయణ, సుశీల, ప్రధాన కార్యదర్శిగా లక్ష్మయ్య, సంయుక్త కార్యదర్శిగా అరుణ్ కుమార్, లావణ్యశిల్ప, ఫైనాన్స్ సెక్రెటరీ గా సుభాకర్,కార్యదర్శులు గా సుకన్య, సింహాచలం, రవీందర్ రెడ్డి ఎన్నికయ్యారు. అదేవిధంగా కాగజ్నగర్ టియుటిఎఫ్ పట్టణ శాఖ గౌరవ అధ్యక్షులుగా శ్యాంరావ్, అధ్యక్షులుగా అనీస్ హమ్మద్, సహాధ్యక్షులు గా సునీల్ కుమార్, సూర్య, ప్రధాన కార్యదర్శిగా కృష్ణాచంద్, సంయుక్త కార్యదర్శిగా పద్మావతి, సాయిరామని, ఫైనాన్స్ సెక్రెటరీ గా రాజేశ్వర్ ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారిగా శాంతికుమర్, ఎన్నికల పరిశీలకులుగా జిల్లా సహాధ్యక్షులుగా భానుప్రకాష్, సవిత వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రాథమిక సభ్యులు పాల్గొన్నారు.

**స్థానికత ఆధారంగా ఉపాధ్యాయులను బదిలి చేయాలి**

స్థానిక ఆధారంగా ఉపాధ్యాయులను బదిలీ చేయాలని టియుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు శాంతి కుమార్ అన్నారు. శుక్రవారం కాగజ్ నగర్ లోని స్థానిక పెట్రోల్ పంప్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన మండల, పట్టణ శాఖల నూతన కార్యవర్గ ఎన్నికలకు ముందు ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం డీఎస్సీ ద్వారా 11 వేల పోస్టులు భర్తీ చేయనున్నట్టు ప్రకటించడం హర్షనీయమన్నారు. డీఎస్సీ ద్వారా మన జిల్లాలో ఖాళీగా ఉన్న 342 పోస్టులు భర్తీ అవుతాయని అన్నారు. డీఎస్సీ ద్వారా ఖాళీలు నింపడానికి ముందు జీవో 317 ద్వారా నియమితులై మన జిల్లాలో ఉన్న వేరే జిల్లాల వారిని స్థానికత ఆధారంగా వారి సొంత జిల్లాలకు పంపే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. ఎన్నికల కోడ్ రాకముందే సిపిఎస్ మీద నిర్ణయం తీసుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండలంలోని టీయుటిఎఫ్ నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

## ప్రజా పంపిణీ బియ్యం పట్టివేత

**సుమారు 70 క్వింటాళ్ళ పిడి ఎస్ రైస్ పట్టుకున్న టాస్క్ ఫోర్సు**

**రెండు ట్రాలీలు స్వాధీనం**

**సుల్తానాబాద్, మార్చి 01 (నినాదం న్యూస్):** సుల్తానాబాద్ మండల పోలీస్ స్టేషన్ పరిధి చుట్ట ప్రక్కల ప్రాంతాల నుండి తక్కువ ధరలకు కొ నుగోలు చేసి దేవునిపల్లి గ్రామంలో రెండు ట్రాలీ వాహ నాలలో రవాణా కు సిద్ధంగా ఉంచారనే న మ్మదగిన సమాచారం మేరకు టాస్క్ ఫోర్సు సిబ్బందితో కలిసి తనిఖీలు నిర్వహించగా అట్టి బియ్యం వారణాసి సమ్మయ్య ఎస్సీ బుడిగె జంగం దేవునిపల్లి గ్రామం సుల్తానాబాద్ మండలం కి చెందినవి గా గుర్తించి సుమారు 70 క్వింటాళ్ల ప్రజా పంపిణీ బియ్యం స్వాధీనపరుచుకోని రెం డు



టాటా జినాన్ ట్రాలీ వాహనాలు TS08 UD 3845, AP23 X 7759, ట్రాలీలను తదుపరి విచారణ నిమిత్తం సుల్తానాబాద్ పోలీస్ స్టేషన్ కీ తరలించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై వినిత పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## 8న పెద్దపల్లి పార్లమెంట్ స్థాయి సదస్సు విజయవంతం చేయాలి



**మంచిర్యాల ప్రతినిధి మార్చి1(నినాదం న్యూస్)** ఎం ఆర్ పి ఎస్ బెల్లంపల్లి నియోజకవర్గ స్థాయి సమావేశం మండల అధ్యక్షులు కుషనపల్లి రాజలింగు అధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు.ఈ సమావేశంలో మాదిగ జాతి భవిష్యత్ కోసం వీర మరణం పొందిన మాదిగ జాతి వీరులకు నివాళులు అర్పించారు, అనంతరం ఎం ఆర్ పి ఎస్,ఎం ఎస్ పి జిల్లా ఇంఛార్జి గుండా థామస్,జిల్లా అధ్యక్షులు చెన్నూరి సమ్మయ్య లు మట్లాడుతు మంద కృష్ణ మాదిగ అధ్వర్యంలో గత ముప్పై సంవత్సరాలుగ జాతి భవిష్యత్ కోసం ఉద్యమం చేస్తున్న తరుణంలో వీరమరణం పొందిన అమరుల త్యాగం మరువలేనిదని వారు అన్నారు.ఈ నెల 8న మంద కృష్ణ అధ్వర్యంలో పెద్దపల్లి పార్లమెంట్ నియోజవర్గ స్థాయి సదస్సు నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ సదస్సు ను ప్రతి గ్రామ,మండల, నియోజవర్గ స్థాయి నుండి ఎం ఆర్ పి ఎస్ నాయకులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.సమావేశంలో నాయకులు జిలకర శంకర్,గోగర్ల శేఖర్, కాసిపేట కృష్ణ,బొంకూరి రాంచందర్,బొడ్డు రవీందర్, అరెల్లి గణేష్,ఇడిగిరాల అరుణ్,వేల్పుల ఉదయ్, కొప్పర్తి రాజలింగు,బరిగెల రఘు,కాల్వల కేశవ్, పవన్,నాతరి భీమయ్య తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో 8మందికి తీవ్రగాయాలు..

**మంచిర్యాల ప్రతినిధి మార్చి 1 (నినాదం న్యూస్):** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని ఎంపిడిఓ కార్యాలయం సమీపంలో చెత్త డంపింగ్ యార్డ్ ఎదురుగా శుక్రవారం ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. స్థానికుల వివరాల ప్రకారం తాళ్ల గురిజాల నుండి బెల్లంపల్లి బజార్ వైపు వస్తున్న ఆటోను ఓ ద్విచక్ర వాహనదారుడు బలంగా ఢీకొట్టగా ఆటోలో ప్రయాణిస్తున్న సుమారు 8మందికి తీవ్ర గాయాలయ్యాయి.సంఘటన స్థలం వద్ద ఉన్న స్థానికులు108కాల్ చేసి క్షతగాత్రులను ఆంబులెన్స్ లో బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుప్రతికి తరలించారు.ఈ మేరకు తాళ్ళగురిజాల పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.





## ఎసిపిని కలిసిన నాయకులు రాజేష్

**మంచిర్యాల ప్రతినిధి మార్చి1(నినాదం న్యూస్):** బెల్లంపల్లి నూతన ఎసిపి గా బాధ్యతలు స్వీకరించిన ఎసిపి రవికుమార్ ను తెలంగాణ మాలమహానాడు మంచిర్యాల జిల్లా అధ్యక్షులు కుంబాల రాజేష్ మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు 2005 నుండి 2008 వరకు ఎస్ఐ గా విధులు నిర్వర్తించారని, ఆయన ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న సమయంలో తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమం ఉవ్వెత్తున సాగుతుందని ఆ క్రమంలో ఆయన తమకు ఎంతో సహాయ సహకారాలు అందించి రాష్ట్ర సాధన ఉద్యమంలో తనవంతు సహాయ సహకారాలు అందించి తన అభిమానాన్ని చాటుకున్నారని ఆనాటి సంఘటనలు గుర్తు చేసుకున్నారు.అనంతరం సిఐ గా పదోన్నతి రావడంతో బదిలీపై వెళ్లి ఇతర జిల్లాలో ఆయన విధులు నిర్వహించారని అన్నారు.ఆయన ఎక్కడ విధులు నిర్వర్తించినా తమ స్వంత పనులపై ఆ ప్రాంతానికి వెళ్లిన సమయంలో ఒక్క ఫోన్ చేసిన వెంటనే ఆప్యాయంగా పలకరించి తమను హక్కున చేర్చుకుని బెల్లంపల్లికి తనకు ఉన్న అనుబంధాన్ని,ప్రేమాభిమానాలను చాటుకునేవారని అన్నారు.

# పరకాలలో విజయసంకల్ప యాత్రకు భారీ స్పందన

- మీడియా సమావేశంలో గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి

**పరకాల, మార్చి 1 (నినాదం న్యూస్)**
బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ శుక్రవారం పోయేది మేడిగడ్డ పర్యటన కాదు .కేసీఆర్ పాప ప్రక్షాళన యాత్ర అని బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం పరకాల పట్టణంలోని శ్రీ లక్ష్మీ సాయి కన్వెన్షన్ హాల్లో పరకాల నియోజకవర్గ కన్వీనర్ ముల్క ప్రసాద్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి, హనుమకొండ మాజీ ఎమ్మెల్యే మార్తినేని ధర్మారావు, పాల్గొన్నారు. విలేకరుల సమావేశంలో గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రజల ఆస్తులను కాళేశ్వరం ప్రాజెక్టు నాణ్యత లేకుండా నిర్మిస్తే అవి ఈరోజు కూలిపోయేందుకు సిద్ధంగా ఉన్నాయని ఎద్దేవా



చేశారు. కేటీఆర్ ఈరోజు మేడిగడ్డ పర్యటనకు వెళు_న్నాడని అది బిఆర్ఎస్ పాప ప్రక్షాళన యాత్రగా పేర్కొన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ మాయమాటలతో అధికారంలోకి వచ్చి బిఆర్ఎస్ చేసిన అబండాలను ఎన్నో ఎత్తిచూపి ఇప్పుడు అధికారం రావడంతోనే వాటిని మర్చిపోయిందని గుర్తు చేశారు. దేశంలో నరేంద్ర మోడీ చేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు తెలిపేందుకు ప్రజాసంకల్పయాత్ర చేస్తున్నామని ప్రజలందరూ ప్రజాసంకల్పయాత్రకు బ్రహ్మరథం పడుతున్నారని, 17 పార్లమెంట్ స్థానాలను బిజెపి గెలుచుకుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పరకాల కాంటెస్ట్ ఎమ్మెల్యే డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ రావు, యాత్ర ప్రముఖ చాడ శ్రీనివాస్ రెడ్డి, మాజీ శాసన సభ్యులు కొండేటి శ్రీదర్, కార్యవర్గ సభ్యులు డాక్టర్ పెసరు విజయచందర్ రెడ్డి, డాక్టర్ సిరంగి సంతోష్ కుమార్, గుజ్జు సత్యనారాయణ రావు ,రాష్ట్ర నాయకులు దేవునూరి మేగణాత్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్పి జయంత్ లాల్ ,కొండి జితేందర్ రెడ్డి, ఉపాధ్యక్షులు ముత్యాల శ్రీనివాస్ ,కార్యదర్శి ఎర్రం రామన్న ,ఆసెంబ్లీ కన్వీనర్ ములుక ప్రసాద్ ,మాదరపు రతన్ , బీజేవైఎం ప్రధాన కార్యదర్శి ఎరుకల దివాకర్ ,పట్టణ అధ్యక్షులు మార్త బిక్షపతి ,జంగిలి నాగరాజ్ ,ఎరుసడ్ల సదానందం ,గోగుల రాజిరెడ్డి ,పుట్ట రవీందర్, ప్రధాన కార్యదర్శి గాజుల నిరంజన్ ,కుక్కల విజయ్ ,కౌన్సిల్లర్ కొలనుపాక భద్రయ్య, బెజ్జేంకి పూర్ణచారీ ,మార్త రాజభద్రయ్య చిటురి అశోక్ సిరంగి సతీష్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల సంక్షేమమే పీఆర్టీయూ ధ్యేయం

**పరకాల, మార్చి 1 (నినాదం న్యూస్)**
ప్రోగ్రెసివ్ రికగ్నైటెడ్ టీచర్స్ యునియన్ రాష్ట్ర అధ్యక్షులు పింగిలి శ్రీపాల్ రెడ్డి హనుమకొండ జిల్లా అధ్యక్షులు మందల తిరుపతిరెడ్డి ఉపాధ్యాయుల సంక్షేమ నిధి బాండ్లను నడికుడ మండల శాఖ అధ్యక్షులు అచ్చ సుదర్శన్, ప్రధాన కార్యదర్శి సతీష్‌కు అందజేశారు. ఈ బాండ్ పేపర్లను పి ఆర్ టి యు నడికూడ మండల శాఖ ఆధ్వర్యంలో ఉపాధ్యాయుల సంక్షేమ నిధి బాండ్ పేపర్లను హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి పలిత శ్రీహరి మండలంలోని ఉపాధ్యాయులకు అందజేశారు. ఈ సందర్భంగా ఫలిత శ్రీహరి మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించడంలో పిఆర్టియు సంఘం ఎప్పుడు ముందుంటుందని



ఉపాధ్యాయుల సమస్యలే కాకుండా ఉపాధ్యాయుల యొక్క సంక్షేమం కూడా ముఖ్యమని భావించిన పిఆర్టియు రాష్ట్ర అధ్యక్షులు పింగిలి శ్రీపాల్ రెడ్డి ఉపాధ్యాయుల సంక్షేమ నిధిని ఏర్పాటు చేయడం జరిగిందనీ, ఆ నిధికి సంబంధించిన బాండ్ పేపర్లను ఈరోజు ఉపాధ్యాయులకు అందజేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో పిఆర్టియు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు నందికొండ రఘోత్తమ్ రెడ్డి, నడికుడ మండల శాఖ అధ్యక్షులు అచ్చ సుదర్శన్, ప్రధాన కార్యదర్శి సతీష్, ఉపాధ్యాయులు భద్రయ్య, రామయ్య, కోటేశ్వర్, జగదీశ్వర్, రాజేందర్, ఝాన్సీ పాల్గొన్నారు.

# పరకాలలో విజయ సంకల్పయాత్ర

- మూడవసారి దేశ ప్రధాని మోడీనే...
- పాల్వాయి హరీష్ బాబు

**పరకాల, ఫిబ్రవరి 29 (నినాదం న్యూస్)**
తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా భారతీయ జనతా పార్టీ చేపట్టిన విజయసంకల్ప యాత్ర ఆనందదాయకంగా సాగుతోంది. గురువారం పరకాల పట్టణ కేంద్రం లో పరకాల నియోజకవర్గ యాత్ర ప్రముఖ్, బిజెపి కాంటెస్టెంట్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ రావు ఆధ్వర్యంలో బస్టాండ్ కూడలి కార్నర్ సమావేశం నిర్వహించారు. ఈ ముఖ్య అతిథులుగా సిర్పూర్ కాగజ్ నాగర్ ఎమ్మెల్యే, చీఫ్ విప్ పాల్వాయి హరీష్ బాబు, తమిళనాడు బిజెపి కో ఇంచార్జ్ పొంగులేటి సుధాకర్ రెడ్డి , బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు గరికపాటి రామ్మోహన్ రావులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు మాట్లాడుతూ కేసీఆర్ తరహాలోనే



కాంగ్రెస్ పాలన సాగుతోందని విమర్శించారు. భారాస ఒక్క సీటు గెలిచినా వృథానే అంటూ వ్యాఖ్యానించారు. వచ్చే ఎన్నికల తర్వాత రాహుల్ గాంధీ విదేశాలకు వెళ్లడం ఖాయమని జోస్యం చెప్పారు. మద్యం కేసులో భారాస ఎమ్మెల్సీ కవిత.. త్వరలో జైలుకు వెళ్తారని అన్నారు . అవినీతి పరులంతా కలిసి ఇండియా కూటమి అంటూ ఒక గ్రూపును తయారు చేసుకున్నారని విమర్శించారు. మోదీ మూడోసారి ప్రధాని కాకుండా ఏ పార్టీ అడ్డుకోలేదని స్పష్టం చేశారు. భాజపా విజయసంకల్ప యాత్రలతో.. క్షేత్రస్థాయిలో కమలదళంలో కొత్త ఉత్సాహం వచ్చినట్లు అవుతోంది. ఎక్కడికక్కడ ప్రజలందరూ బిజెపిని గెలిపిస్తామని ప్రజలందరూ చర్చించుకుంటున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర పార్లమెంట్ ఎన్నికలలో అత్యధిక సీటు బిజెపి గెలుపొందడం మూడోసారి దేశ ప్రధానిగా మోడీ కావడం ఖాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ మాజీ ఎమ్మెల్యేలు ఒంటేరు జయపాల్. ధర్మారావు వరంగల్ పార్లమెంటరీ ప్రబారి మురళీధర్ గౌడ్, బిజెపి రాష్ట్ర నాయకులు కొండేటి శ్రీధర్ పరకాల కంటెస్టెంట్ ఎమ్మెల్యే డాక్టర్ ఖాళి ప్రసాద్ డాక్టర్ పెసరు విజయ చందర్ రెడ్డి, డాక్టర్ సిరంగి సంతోష్ కుమార్, గుజ్జుల సత్యనారాయణ రావు మేఘనాథ్ ఎర్రం రామన్న జిల్లా నాయకులు జయంతి లాల్ పట్టణ అధ్యక్షుడు మార్త బిక్షపతి, బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అమరధామంలో మాదిగ అమరవీరులకు ఘన నివాళులు



**పరకాల, మార్చి 1 (నినాదం న్యూస్)**
పరకాల పట్టణ కేంద్రంలోని అమరధామంలో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మాదిగ అమరుల చిత్ర పటాలకుఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి ఏకు శంకర్ మాదిగకొయ్యడ శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ పరకాల పట్టణ అధ్యక్షుడు ఘన నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ మాదిగల ఆత్మగౌరవ సమస్య అయినటువంటి ఎస్సీ ఎబిసిడి వర్గీకరణ కోసం ప్రాణ త్యాగాలు చేసిన మాదిగ అమరవీరులకు ఘన నివాళులర్పించారు వారి యొక్క ఆకాంక్షలు వర్గీకరణ సాధించేంతవరకు మాదిగలు వర్గీకరణ పట్ల చిత్తశుద్ధితో మాదిగలంతా ఏకమై మందకృష్ణ మాదిగ నాయకత్వాన్ని బలపరుస్తూ వర్గీకరణ ఉద్యమంలో మన వంతు కర్తవ్యాలను నిర్వహిస్తూ ఉద్యమాన్ని ముందుకు నడిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ పట్టణ అధ్యక్షులు బొచ్చు ప్రశాంత్ . మాదిగ పెయింటర్స్ అసోసియేషన్ పరకాల మండల అధ్యక్షులు గోపాల్ మాదిగ. బొచ్చు చంద్రశేఖర్ మాదిగ .మడికొండ నవీన్ మాదిగ .గోల్కొండ కృష్ణ మాదిగ. బొచ్చు సంపత్ మాదిగ రాజేష్ కుమార్ జిల్లెల్ల ప్రవీణ్. రమేష్. రాజు రాజ్ కుమార్ యాకయ్య .పవన్.రవీందర్.తదితరులు పాల్గొన్నారు.

## కేటీఆర్‌కు ఘనస్వాగతం పలికిన మాజీ ఎమ్మెల్యే చల్లా

- కార్యకర్తలపై పోలీసులు థర్డ్ డిగ్రీ ప్రయోగించడంపై కేటీఆర్ సీరియస్



**పరకాల, మార్చి 1 (నినాదం న్యూస్)**
ఛలో మేడిగడ్డ కార్యక్రమంలో భాగంగా పరకాలకు చేరుకున్న బీఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కు పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఘన స్వాగతం పలికారు..ఇటీవల పరకాలకు చెందిన బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలపై పోలీసుల థర్డ్ డిగ్రీ ప్రయోగించడంపై కేటీఆర్ సీరియస్. ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతి కార్యకర్తలు కాపాడుకుంటాను అని అన్నారు. వెంటనే ఆగ్రహంతోవరంగల్ సిపి అంబర్ కిషోర్ ఝాకు కేటీఆర్. ఫోన్ చేసి ఎస్ఐ ని సస్పెండ్ చేసి మిగతా ఉన్నత అధికారులను కాపాడడం సరికాదు అని అన్నారు. .పోలీసుల దాడిలో తీవ్ర గాయాలైన మా నాయకులను నన్ను కలవడానికి వస్తుంటే హౌస్ అరెస్ట్ చేయడం సరికాదు అని మండిపడ్డారు. ఏ పార్టీ అధికారం ఉంది కాదు.. పోలీసులు చట్టం, న్యాయానికి లోబడి పని చేయాలని చట్టాన్ని చేతిలోకి తీసుకుంటే ఎవరు ఊరుకునే ప్రసక్తి లేదు అని అన్నారు. పోలీసుల ఓవరాక్షన్ ఖండించిన కేటీఆర్ కార్యకర్తలకు పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని.. ఈ అంశంలో మానవ హక్కుల సంఘాన్ని ఆశ్రయిస్తామని అన్నారు.బిఆర్ఎస్ నాయకులు దాడులకు భయపడకుండా కాంగ్రెస్ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లో ఎండ కట్టాలని కార్యకర్తలకు మనోధైర్యం నింపారు . ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మరియు పరకాల నియోజకవర్గం బిఆర్ఎస్ ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల ఏకాగ్రత చెదరకుండా చూడాల్సిన బాధ్యత తల్లిదండ్రులు, ఉపాధ్యాయులదే..



**నిజామాబాద్ ప్రతినిధి, మార్చి 1 (నినాదం న్యూస్)**

పరీక్షల సమయంలో విద్యార్థులకు ఏకాగ్రత చెదరకుండా చూడాల్సిన బాధ్యత తల్లిదండ్రులు, ఉపాధ్యాయులదేనని ప్రముఖ సైకియాలజిస్ట్ డాక్టర్ విశాల్ సూచించారు. గురువారం నగరంలోని ఎస్సీ హాస్టల్ లో రోటరీ క్లబ్ ఆఫ్ జేమ్స్,నిజామాబాద్ ఆధ్వర్యంలో డిగ్రీ , పీజీ విద్యార్థులకు పరీక్షలపై ఒత్తిడి గురి కాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రముఖ సైకియాలజిస్ట్ డాక్టర్ విశాల్ పలు సలహాలు, సూచనలు చేశారు. ఈ సందర్భంగా వైద్యులు విశాల్ మాట్లాడుతూ పరీక్షలు సమీపిస్తున్న ప్రస్తుత తరుణంలో విద్యార్థుల్లో ఆందోళన స్థాయిలను తగ్గించడంతో పాటు ఒత్తిడి ఫీల్ అవ్వకుండా చూడాలన్నారు. మానసిక ప్రశాంతతను పెంపొందించడానికి, పరీక్షల సమయంలో ఒత్తిడిని తగ్గించడానికి ధ్యాన సంగీతం ఒక అద్భుతమైన మార్గమన్నారు. ధ్యాన సంగీతం ఒక ప్రశాంతత ప్రభావాన్ని కలిగి ఉంటుందన్నారు. ఇది ఒత్తిడి స్థాయిలను తగ్గించడంలో సహాయపడుతుందని, ముఖ్యంగా పరీక్షల సమయంలో ఒత్తిడి ఎక్కువగా ఉన్నప్పుడు.. ఇది మానసిక స్థితిపై సానుకూల ప్రభావాన్ని సృష్టించి ఏకాగ్రతను మెరుగుపరచడంలో సహాయపడుతుందన్నారు. అతిగా ఆలోచించుకొని మానసిక ప్రశాంతతను కోల్పోకూడదని, ఎప్పుడూ అటెన్షన్లో ఉన్నప్పుడే మన ఇంద్రియాలు సక్రమంగా పనిచేస్తాయన్నారరు. చిన్న చిన్న విషయాల ని సీరియస్ గా తీసుకోకూడదన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు భూలోకం విజయ్ కాంత్ రావ్, కార్యదర్శి వీర బ్రహ్మం, ప్రాజెక్ట్ ఛైర్మెన్ కోటగిరి చంద్రశేఖర్, సభ్యులు ముక్క శ్రీనివాస్, సంపత్, సూర్య ప్రకాష్, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ నాగ లక్ష్మీ, డీఎస్ సీడీసీ శశి కళ, ఏఎస్ సీడీవో భూమయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీడీవో కార్యాలయాన్ని పరిశీలించిన జెడ్పి సీఈవో రామ్‌రెడ్డి



**పరకాల, మార్చి 1 (నినాదం న్యూస్)**

పరకాల మండల ప్రజా పరిషత్ కార్యాలయాన్ని హన్మకొండ జిల్లా పరిషత్ సీఈఓ రామ్ రెడ్డి పరిశీలించారు. అనంతరం రికార్డులను పరిశీలించి మండలంలోని గ్రామాలలో స్పెషల్ ఆఫీసర్ల పాలనపై ఎంపీడీవో పెద్ది ఆంజనేయులు ను అడిగి తెలుసుకోవడం జరిగింది. గ్రామాలలో పారిశుద్ధ్య పనులు సక్రమంగా నడిచేలా అధికారులు చర్యలు తీసుకోవాలని పలు సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా హనుమకొండ జిల్లా జెడ్పి సీఈఓ గా నూతన బాధ్యతలు చేపట్టి మండలానికి వచ్చిన సీఈఓ రామ్ రెడ్డికి పరకాల ఎంపీడీవో పెద్ది ఆంజనేయులు శుభాకాంక్షలు తెలియజేశారు.

# పసుపు ధరకు రెక్కలు

- సీజన్ లో రూ.15 వేలు దాటిన పసుపు ధర
- సీజన్ లో వ్యవసాయ మార్కెట్ లో లక్షా
- 50 వేల క్వింటాళ్ల పసుపు కొనుగోలు
- హర్షం వ్యక్తం చేస్తున్న రైతులు

**నిజామాబాద్ ప్రతినిధి, మార్చి 1 (నినాదం న్యూస్)**

ఫిబ్రవరి 29న క్వింటాల్ పసుపు రూ.15025 ధర పలికింది. 27న పసుపు రూ.14,255 ధర పలికింది. వన్నెల్ (బి)కి చెందిన పన్నాల మహిత అనే మహిళ రైతు తీసుకువచ్చిన 16 క్వింటాల్ కు ఈ ధర పలుకడం విశేషం. శుక్రవారం నిజామాబాద్ వ్యవసాయ మార్కెట్ లో వన్నెల్ (బి) గ్రామానికి చెందిన పాలెం పురుషోత్తం అనే రైతు తీసుకువచ్చిన పది క్వింటాళ్ళ నాణ్యమైన పసుపునకు రూ.15,182 ధర పలికింది. ఈ యేడాది పంట కాలం కలిగిన పసుపు బంగారానికి మంచి ధర పలుకుతుండడంతో రైతుల్లో ఆనందం వ్యక్తమౌతుంది. ఫిబ్రవరి మొదటి వారంలో పసుపు నిజామాబాద్ వ్యవసాయ మార్కెట్ రాక మొదలయింది. అయితే పసుపు గతంలో మాదిరిగా ఎక్కడ రూ.6 వేలు, 7 వేలు పలుకుతుందేమోనని అందరిలో ఆందోళన ఉండేది. కానీ పసుపు ప్రారంభ ధరనే గోల రకానికి రూ.7055 అదే మోడల్ ధర అయితే రూ.10 వేలు కాడి రకమైతే రూ.8 వేల కనిష్ట ధర ఉండగా రూ.11 వేల మోడల్ ధర ఉంది. ఈ సీజన్ లో అత్యధికంగా పసుపు క్రయవిక్రయాలు జరుగుతున్నాయి. నిజామాబాద్ వ్యవసాయ మార్కెట్ కు ఈ సీజన్ లో ఒక ఫిబ్రవరి మాసంలోనే లక్షన్నర క్వింటాళ్ల పసుపు వచ్చిందని మార్కెట్ అధికారులు తెలిపారు. మునుపెన్నడు లేనంతగా ఈ సీజన్ ప్రారంభంలోనే ఆశజనకమైన దర పలుకుతుండాటంతో సాగుదారుల్లో ఉత్సాహం నెలకొంది. గత కొన్నేళ్ళుగా పంట దాదాపు 90 శాతం కొనుగళూ పూర్తయ్యాక ధరలు పెంచి కొనుగోలు చేసే వ్యాపారులు%ా% ఈ సారి ముందు నుండే మంచి దరకు కొనుగోలు చేస్తుండటంతో పసుపు రైతుల్లో ఈ సారి అశలు చిగురించాయి. పసుపు పంట చేతికొచ్చే సమయం దగ్గర పడటంతో పసుపు రైతుల్లో ధరపై సానుకూల ద్రుక్పథం కనబడుతుంది. పసుపు పంట చేతికొచ్చింది. పసుపును శుభ్రం చేసి, ఉడకబెట్టీ, ఆరబెట్టీ, పాలిష్ చేసి మార్కెట్ కి తరలిస్తున్నారు రైతులు. అయితే గత 10 సంవత్సరాలుగా ఇలా పసుపు చేతికొచ్చి మార్కెట్ కి తరలించేటప్పుడు రైతు ధరల విషయంలో ఆందోళన చెందుతాడు. కానీ ఈ సారి అందుకు భిన్నంగా ఉత్సాహంగా పసుపుని మార్కెట్ కి తరలించేందుకు రైతులు సన్నద్ధం అయ్యారు. ఈ సంవత్సరం రాష్ట్రంలో సుమారు50 వేల ఎకరాల్లో పసుపు పంటను సాగు చేశారు. నిజామాబాద్ జిల్లాలో 38 వేలఎకరాలు, నిర్మల్ జిల్లాలో 26 వేల ఎకరాలు, జగిత్యాల జిల్లాలో 26 వేల ఎకరాల్లో పసుపుని సాగు చేసారు. వరంగల్ , వికారాబాద్ జిల్లాలో పసుపును సాగు చేశారు. ఇటీవల స్వల్పంగా పంట మార్కెట్ కి అమ్మకానికి వచ్చింది. దాదాపు రూ.13 వేల పై చిలుకు ధర పలకింది. సాదారణంగా గత కొన్నేళ్ళుగా ప్రారంభంలో రూ.6 వేలకు మించి ధర వచ్చేది కాదు. ఈ సారి ప్రారంభ ధరనే రెండీంతలు పలకటంతో పసుపు రైతులు పంటను విక్రయానికి తరలించేందుకు సిద్ధం అవుతున్నారు. పిబ్రవరి మొదటి వారంలో పసుపు నిజామాబాద్ వ్యవసాయ మార్కెట్ కు రాక మొదలైంది. గత దశాబ్దకాలంలో నామామాత్రపు ధరలకు పసుపును అమ్ముకున్న రైతులు గత రెండూ సీజన్లలో మాత్రం కొంత ఎక్కువ ధరకు పంటను అమ్ముకున్నారు. స్పైసెస్ బోర్డు ప్రాంతీయ కార్యాలయ ఏర్పాటుతో పాటు విదేశాల నుండీ పసుపు దిగుమతి తగ్గించి, ఎగుమతులు పెంచటంతో కొంత మేరకు అధిక ధలు చెల్లించి కొనుగోలు చేసారు వ్యపారులు. అయితే ప్రారంభంలో మాత్రం రూ.5000-6000 వేల రూపాయల నామమత్రపు ధరకు అముకున్నారు



రైతులు. అయితే ఈ సారి ప్రారంభంలోనే రూ.13 వేల పై చిలుకు ధర పలుకుతుండటంతో... పసుపు రైతుల్లో ధరలపై ఆశలు చిగురించాయి. పసుపు బోర్డు ఏర్పాటు కావటాంతో పాటు రైతులకు సరిపడా మద్దతు ధర ఇచ్చేందుకు కేంద్రం సిద్ధంగా ఉండటాంతో ఈ సీజన్లో మంచి ధరలు వస్తాయని పసుపు రైతులు ఆశిస్తున్నారు. గురువారం వరకు నిజామాబాద్ వ్యవసాయ మార్కేట్ కు లక్ష క్వింటాళ్ల పసుపు వచ్చినట్లు మార్కేట్ కమిటి అధికారులు చెబతున్నారు. నిజామాబాద్ మార్కెట్ యార్డు తెలంగాణ రాష్ట్రంలోనే పసుపు పంటకు ప్రధాన మార్కెట్ గా ఉంది. నిజామాబాద్ జిల్లాతో పాటు నిర్మల్, జగిత్యాల, కరీంనగర్, మహబూబాబాద్ నుండీ రైతులు తాము పండించిన పసుపు పంటను అమ్ముకునేందుకు ఇక్కడికి వస్తారు. ప్రతి సంవత్సరం నిజామాబాద్ మార్కెట్ కు 10 లక్షల క్వింటాళ్ళ పసుపు పంట అమ్మకానికి వచ్చేది. దీంతో రూ.10 కోట్ల ఆదాయం కేవలం పసుపు పంట ద్వారా మార్కెట్ యార్డుకు వచ్చేది. కానీ సరైన ధరలు లేక విస్తీర్ణం తగ్గటంతో గత కొన్నేళ్ళుగా ఈ మేరకు అమ్మకాలు జరగలేదు. అయితే గత సీజన్లో అనూహ్యంగా ధరలు పెరగటంతో ఇతర ప్రాంతాల పసుపు అమ్మకానికి నిజామాబాద్ మార్కెట్ కు వస్తుంది. మరోపక్క అధికార యంత్రాంగం కూడా నిజామాబాద్ మార్కెట్ కు పసుపుని అమ్మకానికి తెచ్చేలా రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తుంది. నాణ్యమైన పంట పండించి, భాగా ఎండబెట్టీ, పాలిష్ చేసి తేమ శాతం చూసుకుని తేస్తే మంచి దర ఇస్తామని రైతులకు భరోసా కల్పిస్తున్నారు.

# నాగర్ కర్నూల్ ఎంపీ టికెట్ డాక్టర్ మల్లు రవికి ఇవ్వాలి

- టీపీసీసీ ఆర్గనైజర్ సెక్రెటరీ రాములు

**వనపర్తి జిల్లా ప్రతినిధి, మార్చి 1 (నినాదం న్యూస్)**

నాగర్ కర్నూల్ పార్లమెంటు ఎంపీ సీట్లు డాక్టర్ మల్లు రవికి అధిష్టానం ఇవ్వాలని టి పి సి సి ఆర్గనైజర్ సెక్రెటరీ రాములు కోరారు శనివారం వనపర్తి జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ మొన్న జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరపు నుండి అత్యధిక మెజార్టీతో వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి గెలిపించిన కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు కాంగ్రెస్ పార్టీ అభిమానులకు అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు చెప్పారు వనపర్తి నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ బలంగా ఉందని అన్నారు రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో నాగర్ కర్నూల్ పార్లమెంటు నియోజకవర్గం నుంచి ఎంపీ టికెట్టు డాక్టర్ మల్లురవి కి ఇవ్వాలని కోరుతున్నాము అని అన్నారు గతంలో నాగర్ కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గం నుంచి ఎంపీగా డాక్టర్ మల్లు రవి గెలుపొందడం జరిగిందని మల్లు రవి సీనియర్ నాయకులు ఎంతో కాలం నుంచి కాంగ్రెస్ పార్టీకి సేవలందిస్తున్నాడు అలాంటి వ్యక్తికి నాగర్కర్నూల్ పార్లమెంటు ఎంపీ టికెట్ మల్లు రవి ఇవ్వాలని కోరుతున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో కష్టపడే నాయకులకు కాంగ్రెస్ పార్టీ పది సంవత్సరాలు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు పాదయాత్ర మొదలు పెట్టినప్పుడు రేవంత్ రెడ్డి అడుగులో అడుగై మల్లు రవి తన వయసుకు లెక్కచేయకుండా రేవంతన్న వెంట పాదయాత్రలో డాక్టర్ మల్లు రవి పాదయాత్ర చేయడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆయన సేవలు గుర్తించి ఢిల్లీలో పదవి నియమిస్తే ఆ పదవి వద్దు నాకూగర్కర్నూలే మా ఇల్లు నాగర్ కర్నూల్ లో ప్రజలకు నేను సేవలు అందిస్తాను నాకు నాగర్కర్నూల్ పార్లమెంట్ ఎంపీ టికెట్ ఇవ్వాలని కోరడమైనది. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ



నాయకులు ప్రవీణ్ కుమార్ యాదయ్య యువజన కాంగ్రెస్ జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ నందిమల్ల చంద్రమౌళి మాజీ కౌన్సిలర్ కృష్ణ బాబు వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ డి వెంకటేష్ ఓబీసీ పట్టణ అధ్యక్షులు బొంబాయి మన్నెంకొండ పిడి జయనందం ఈరపోగు శ్రీనివాసులు ఎం రఘు ఎండి అబ్దుల్ రఫీక్ అంబటి రమేష్ శశాంక్ సాగర్ ఎం రాజు ఏ ఆర్ గౌడ్ తిరుపతయ్య పి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# న్యాయ వ్యవస్థలోనీ సమస్యలను పరిష్కరించాలి

**చౌటుప్పల్, మార్చి 1 (నినాదం న్యూస్)**
హైదరాబాదులోని తెలంగాణ సచివాలయం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయం లో చౌటుప్పల్ కోర్టు అడ్వకేట్స్ బార్ అసోసియేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ ప్రముఖ హైకోర్టు న్యాయవాది లాయర్స్ పోరం పర్ సోషల్ జస్టిస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తెలంగాణ సామాజిక చైతన్యత రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు మునుగోడు కంటెస్టెడ్ ఎమ్మెల్యే నర్రి స్వామి కుర్మ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ లా (న్యాయ పరిపాలన) చీఫ్ సెక్రటరీ ఐ ఎ ఎస్ తిరుపతి గారిని తెలంగాణ సచివాలయం లో కలిసి వినతి పత్రాన్ని ఇచ్చిన అనంతరం న్యాయవ్యవస్థలో ఉన్నటువంటి అనేకమైన సమస్యలను నూతనంగా ఏర్పడినటువంటి ప్రభుత్వం వెంటనే పరిష్కరించి సరైన న్యాయం చేకూర్చాలని లాయర్స్ ఫోరమ్ ఫర్ సోషల్ జస్టిస్ రాష్ట్ర కమిటీ తరఫున డిమాండ్ చేస్తున్నామని తెలియజేశారు న్యాయ వ్యవస్థలోని ముఖ్యమైన సమస్యలు.. పి. పి లు పబ్లిక్ ప్రాసిక్యూటర్లు క్యాడర్ లో నియమితులైన వారు మూడు సంవత్సరాలకు ఒకసారి వివిధ ప్రాంతాలకు ట్రాన్స్ఫర్ కావాలి. కానీ హైదరాబాదులోనే గత 15 సంవత్సరాలుగా అనేకమంది పనిచేస్తున్నారు. అందులో చాలామంది ఆంధ్ర పౌరసత్వం ఎడ్యుకేషన్ ఉన్న వాళ్ళు ఉన్నారు దీని వలన తెలంగాణ పబ్లిక్ ప్రాసిక్యూటర్లకు చాలా అన్యాయం జరుగుతుంది ముఖ్యంగా హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లోని నాంపల్లి ఎల్బీనగర్ కుకట్పల్లి



మేడ్చల్ రాజేంద్రనగర్ మల్కాజ్గిరి మొదలైన కోర్టులో 15 సంవత్సరాల వరకు పనిచేస్తున్నారు ఉదాహరణకు ఒకే ప్లేస్ లో చాలా కాలం నుంచి పనిచేస్తున్న ప్రభుత్వ క్యాడర్ పీపీలు రాజలక్ష్మి ,శ్రీరాము ,రజిని శైలజ మొదలైన వారు.. నూతనంగా ఏర్పాటు చేయబడే కోర్టు బిల్డింగులకు వెంటనే పర్మిషన్స్ ఇచ్చి కోర్టు లకు కొత్త భవనాలు ఏర్పడే విధంగా వేకెన్సీ లో ఉన్నటువంటి జిల్లా, దాని సఫార్డినేట్ కోర్టులకు న్యాయమూర్తులను నియమించే విధంగా కృషిచేసి పేరుకుపోతున్నటువంటి కేసులను పరిష్కరించడంలో కీలక పాత్ర పోషించాలి..కోర్టు కానిస్టేబుల్ గా లైసెన్ ఆఫీసర్లుగా పనిచేస్తున్నవారు మూడు సంవత్సరాల కన్నా ఎక్కువ ఉండటం వల్ల నూతనంగా ప్రాక్టీస్ చేసేటటువంటి న్యాయవాదులకు తీవ్రమైన అన్యాయం జరుగుతున్నది కేసుల విషయంలో కోర్టు కానిస్టేబుల్ లో జోక్యాన్ని తగ్గించి వారిని వెంటనే మూడు సంవత్సరాలకు ఒకసారి ట్రాన్స్ఫర్ చేయాలి..నూతన గవర్నమెంట్ తన మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా జూనియర్ న్యాయవాదులకు 5 గౌరవ వేతనం చెల్లించాలి..న్యాయవాదులకు రక్షణ చట్టాలు ఏర్పడే విధంగా అసెంబ్లీలో తీర్మానం చేసి స్టేట్ న్యాయ ప్రొటెక్షన్ ఆక్ట్ తీసుకురావాలి దాని వలన న్యాయవాదులపై జరుగుతున్న దాడులను అరికట్టవచ్చు..నూతనంగా హైకోర్టు మరియు జిల్లా కోర్టులలో నియమించే జిపిలు ఏజీపీలు స్టాండింగ్ కౌన్సిల్ మొదలైన పోస్టుల్లో సామాజిక న్యాయాన్ని పాటిస్తూ ఎస్సీ ఎస్టీ బీసీ న్యాయవాదులకు సరైన ప్రాతినిథ్యం కల్పించాలి. పైన పేర్కొన్నటువంటి సమస్యలను వీలైనంత త్వరగా నూతనంగా ఏర్పడినటువంటి ప్రభుత్వం పరిష్కరించి తెలంగాణలో ఉన్నటువంటి న్యాయవ్యవస్థలో ఉన్న న్యాయవాదులు అందరికీ న్యాయం చేకూర్చే విధంగా పరిష్కరించాలని డిమాండ్ చేస్తున్నం అని తెలియజేశారు ఈ కార్యక్రమంలో లాయర్స్ పోరంపర సోషల్ జస్టిస్ రాష్ట్ర అధ్యక్షులు నాగుల శ్రీనివాస్ యాదవ్ , తెలంగాణ న్యాయవాదుల సమిత అధ్యక్షులు పద్మారావు ,బీసీ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ ఓం ప్రకాష్ యాదవ్, లాయర్స్ ఫోరం కార్యదర్శి సుదర్శన్ నేత సత్యనారాయణ మల్లేష్ మహేష్ బాబు అనేకమంది న్యాయవాదులు పాల్గొన్నారు.

## స్వాములవారి లింగోటం యోగ ధ్యాన సాధన సమితి “ ఆవిర్భావ కమిటీ ఏకగ్రీవంగా ఎన్నిక



**చౌటుప్పల్, మార్చి 1 (నినాదం న్యూస్)**
చౌటుప్పల్ మండలం స్వాములవారి లింగోటం యోగ ధ్యాన మందిర్ లో యోగ గురువు పాలకూర్ల పాండు ఆధ్వర్యంలో యోగ సాధన సభ్యులు అందరూ శుక్రవారం నూతన “స్వాములవారి లింగోటం యోగ ధ్యాన సాధన సమితి “ ఆవిర్భావ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.గౌరవ అధ్యక్షులు చెన్నగోని అంజయ్య గౌడ్ అధ్యక్షులు గంగాపురం గంగాధర్ ఉపాధ్యక్షులు జెల్లా భిక్షపతి ప్రధాన కార్యదర్శి బాతరాజు లింగస్వామి తండ్రి నాగయ్య,సహాయ కార్యదర్శి పల్చమ్ పాపయ్య గౌడ్,సాంస్కృతిక కార్యదర్శి పిట్టల శ్రీనివాస్ కోశాధికారి రాచకొండ శ్రీనివాస్ గౌరవ సలహాదారులు వున్న వసంత దేవరకొండ శ్రీకాంత్ చారి గోద గోవర్ధన్ రాచకొండ నర్సింహ ఈ ఎన్నికకు సహకరించిన యోగ గురువు పాండు కు యోగ సాధకులైన గ్రామ ప్రజలందరికీ నూతన కమిటీ ధన్యవాదాలు తెలిపారు.

## విద్యార్థులకు పండ్లు, స్నాక్స్ అందజేసిన జనసేన పార్టీ అధ్యక్షులు పర్నే శివారెడ్డి



**చౌటుప్పల్, మార్చి 1 (నినాదం న్యూస్)**
లింగోజిగూడెం గ్రామంలో ఉన్న ప్రభుత్వ పాఠశాల లో పదవ తరగతి పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులకు ప్రతిరోజు సాయంకాలం పూట స్నాక్స్ అందజేయాలనే ఉద్దేశం తో శుక్రవారం మొదలుపెట్టడం జరిగింది. శివారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ఉదయం తిని మధ్యాహ్నం తింటారు.అక్కడే ఉండి చదువుకోవాలి అంటే సాయంకాలం కూడా స్నాక్స్ తింటే సాయంత్రం మరో రెండు గంటలకు కూడా పాఠశాలలోనే ఉండి ఇంకా మంచిగా చదువుకోగలరని మంచి మార్కులు సాధించాలని పాఠశాల విద్యార్థులకు సాయంకాలం అందిస్తున్నామని తెలిపారు.పదవ తరగతి లో 10/10 మార్కులు సాధించాలని అలా సాధించిన ఈ పాఠశాల ప్రతీ విద్యార్థికి 10,000 రూపాయలు బహుమతి గా అందజేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో పర్నే శివారెడ్డి, రజిత, పెద్దగొని లింగస్వామి, బాతరాజు అంజి, బత్తిని గణేష్, నన్నురి శివా రెడ్డి, చెరుకు లింగస్వామి, సార శేకర్, రంజిత్ తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా మాదిగ అమరవీరుల దినోత్సవం..

**కోదాడ, మార్చి 1 (నినాదం న్యూస్)**
ఎస్సీ వర్గీకరణ సాధనలో అసువులు బాసిన మాదిగ అమరవీరుల త్యాగం వృథా కానివ్వమని వారి ఆశయ సాధనకోసం పోరాడుతామని ఎం ఎస్ పి, నియోజకవర్గ ఇన్చార్జి, ఏపూరి రాజు మాదిగ ,జిల్లా అధికార ప్రతినిధి ఎం ఎస్ పి, రాష్ట్ర నాయకులు వడ్డేపల్లి కోటేష్ అన్నారు.మాదిగ అమరవీరుల దినోత్సవం సందర్భంగా స్థానిక కోదాడ పట్టణం బస్టాండ్ చౌరస్తాలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి ల ఆధ్వర్యంలో శుక్రవారం ఘన%శీ%గా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... జాతి భవిష్యత్తు కోసం పోరాడుతున్న మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో 30 సంవత్సరాల ఆకాంక్ష అయిన ఎస్సీ వర్గీకరణ పోరాటంలో యావత్ మాదిగ జాతి పాల్గొని సాధించుకొని మాదిగ అమరవీరులకు అంకితం చేయాలని పిలుపునిచ్చారు కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఏపూరి సత్యరాజు మాదిగ,ఎంఎస్పి కోదాడ మండల అధ్యక్షులు ఒగ్గు ఏసోబు మాదిగ ,చిలుకూరు మండల అధ్యక్షులు మల్లెపంగు సూరి మాదిగ, మునగాల




మండల అధ్యక్షులు గుడిపాటి కనకయ్య మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

# కనుల పండువగా కనకదుర్గమ్మ జాతర..

- భక్తుల రాకతో కలకలలాడిన బేతవోలు గ్రామం...
- ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి
- ఆకట్టుకున్న ఎడ్లబండ్లు పందెలు, ప్రభలు..

**కోదాడ, మార్చి 1 (నినాదం న్యూస్)**
చిలుకూరు మండలం బేతవోలు కనకదుర్గమ్మ (బండ్ల పండుగ) జాతర శుక్రవారం అంగరంగ వైభవంగా ప్రారంభమైంది. వివిధ ప్రాంతాల నుండి భక్తుల రాకతో గ్రామం కలకలలాడింది. తొలుత భక్తులు తమ ఎడ్ల బండ్లు, ట్రాక్టర్లను అమ్మవారి గుడి చుట్టూ ప్రదక్షిణలు చేయించారు. కోదాడ ఎమ్మెల్యే నలమాద పద్మావతి కనకదుర్గమ్మకు ప్రత్యేక పూజలు చేశారు. పలు పార్టీలు తమకు నిర్దేశించిన ప్రదేశాల్లో సాంస్కృతిక వేదికలు ఏర్పాటు చేసుకున్నారు. కాంగ్రెస్ వేదిక, ఒంగోలు గిత్తల ఎద్దుల పందేలను ఎమ్మెల్యే పద్మావతి ప్రారంభించగా సీపీఐ వేదికను పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గన్నా చంద్రశేఖర్, బీఆర్ఎస్ వేదికను మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ ప్రారంభించారు. పలు ప్రాంతాల ప్రజల హాజరుతో బేతవోలు సందడి సంతరించుకుంది. రాష్ట స్థాయి ఎద్దులు పోటీలో పాల్గొనడంతో ప్రజలు ఆసక్తిగా తిలకించారు. ఎంపీపీ బండ్ల ప్రశాంతి కుమారి కోటయ్య, జడ్పీటీసీ బొలిశెట్టి శిరీష నాగేంద్రబాబు, ఎంపీటీసీలు వి.ధనమూర్తి, సైదా బాబు, మాజీ సర్పంచ్ వట్టికూటి చంద్రకళ నాగయ్య,



సీపీఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు, బీఆర్ఎస్ నాయకులు పచ్చిపాల వేణు యాదవ్, మాజీ ఎంపీపీ బజ్జూరి వెంకటరెడ్డి, తాళ్లూరి శ్రీనివాస్, జానకిరామాచారి, రెమిడాల ఆనందరావు, గణపవరపు నాగరాజు, మండవ వెంకటేశ్వర్లు, కొండా కోటయ్య, రెమిడాల రాజు తదితరులు పాల్గొనగా ఎస్సై సురభి రాంబాబు బందోబస్తు పర్యవేక్షించారు.

## నేడు హజ్ యాత్రికులకు శిక్షణ తరగతులు..



**మిర్యాలగూడ, మార్చి 1 (నినాదం న్యూస్)**
పవిత్ర మక్కా హజ్ యాత్రకు వెళ్లే ముస్లిమ్స్ సోదరులకు ఈనెల 2 (శనివారం) ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు మిర్యాలగూడ పట్టణంలోని అరాఫత్ మస్జిద్ (చిన్న మసీదు)లో తొలి విడత శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నట్లు మిర్యాలగూడ డివిజన్ హజ్ సొసైటీ కార్యదర్శి ఎండి.అర్షద్ ఖాన్, సభ్యులు ఇస్మాయిల్, వాజిద్, అలీంలు తెలిపారు. శిక్షణ తరగతులకు ప్రధాన వక్తగా జగిత్యాల జిల్లా కోరట్ల చెందిన ప్రముఖ మౌలానా మజాహర్ ఖాస్మి, హాజరవుతున్నట్లు వారు తెలిపారు. ఈ శిక్షణ తరగతులకు మిర్యాలగూడ డివిజన్ వ్యాప్తంగా యాత్రికులు విధిగా హాజరుకావాలని వారు కోరారు. మౌలానా మజాహర్ అమూల్యమైన సందేశాన్ని సలహాలను తెలియజేస్తారని వారు తెలిపారు.

# మార్చి 3న చలో ఖమ్మం ఐక్యత జాతీయ మహాసభలను జయప్రదం చేయండి

**కేసముద్రం, మార్చి 1 (నినాదం న్యూస్)**
దోపిడీకి గురవుతున్న ప్రజలను ఐక్యం చేసి వర్గ పోరాటాలను తీవ్రతరం చేసే కృషిలో భాగంగా మార్చి3 నుంచి 5 వరకు ఖమ్మం పట్టణంలో జరుగు మూడు విప్లవ సంస్థల ఐక్యత జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ (ప్రజాపంద )మహబూబాబాద్ జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవి అన్నారు. మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో నేడు జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఆయన హాజరై ప్రసంగించారు. దేశంలో రోజురోజుకు పెరుగుతున్న ఫాసిస్టు పోకడలను ఎదుర్కొనటానికి విప్లవ ప్రజాస్వామిక వాదుల ఏకీకరణ అవసరమని అందులో భాగంగా సిపిఐ ఎంఎల్ ప్రజాపంద, పిసిసి సిపిఐ ఎంఎల్,సిపిఐ ఎంఎల్ సంస్థలు ఒకటిగా ఏర్పడను ఉన్నాయని అన్నారు. దేశ సర్వసంపదలను, శ్రమ శక్తిని కార్పొరేట్ బౌహుల జాతి కంపెనీలకు ప్రధాని మోడీ హారతి పళ్లెంలో పెట్టి అప్పచెప్పుతున్నాడని అన్నారు. ఫలితంగా పేదలు మరింత పేదలుగా ధనికులు ఆకాశమంత ఎత్తు ఎదుగుతున్నారని నిరుద్యోగం, పేదరికం, ఆకలి చావులు, వలసలు, వివక్షత తీవ్రమవుతున్నాయని అన్నారు. ప్రజలలో పెరుగుతున్న ప్రభుత్వ వ్యతిరేకతను దారి మలించటానికి మోడీ సర్కార్ దేవుడు మతం లాంటి వ్యక్తిగత విషయాలను రాజకీయం చేస్తూ మరోసారి అధికారం కోసం అడ్డదారులు తొక్కుతున్నారని అన్నారు. రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర చట్టం చేస్తానని ఇచ్చిన హామీని మరిచి ఢిల్లీలో రైతులపై కాల్పులు జరుపుతూ డ్రోన్ కెమెరాలతో శత్రు సైన్యాల మీద దాడి చేసిన తరహాలో భాష్ప వాయు గోళాలు వదలటం హేయమైన చర్య అని అన్నారు. మోడీ సర్కార్ అనుసరిస్తున్న ఆర్థిక,రాజకీయ, సామాజిక విధానాలపై చర్చించి భవిష్యత్తు ఉద్యమ కర్తవ్యాలను తీసుకొనటానికి జరుగు జాతీయ ఐక్యత మహాసభలను జయప్రదం చేయాలని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయటానికి చిత్తశుద్ధితో కృషి చేయాలని లేదంటే ఉద్యమాలు తప్పవని అన్నారు. ఇంకా ఈ సమావేశంలో కేసముద్రం సంయుక్త మండలాల కార్యదర్శి కె భాస్కర్ రెడ్డి సహాయ కార్యదర్శి పైనుల యాకయ్య డివిజన్ నాయకులు ఆవుల కట్టయ్య పి వై ఎల్ నాయకులు కోట గంగరాజు తదితరులు పాల్గొన్నారు.



# అర్హులైన వారందరికీ ఉచిత గృహ జ్యోతి విద్యుత్ పథకం నేటి నుండి అమలు

- జీరో బిల్లుల జారీ ప్రక్రియ ప్రారంభం
- ఎడిఇలు రవికుమార్, రవీందర్‌రెడ్డి



**మిర్యాలగూడ, మార్చి 1 (నినాదం న్యూస్)**
విద్యుత్ వినియోగదారులు అర్హులైన వారికి రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన గృహ జ్యోతి పథకంలో భాగంగా 200 యూనిట్ల లోపు విద్యుత్ వినియోగించుకున్న వినియోగదారులకు మార్చి ఒకటి నుండి జీరో బిల్లులు ఇవ్వడం జరుగుతున్నదని మిర్యాలగూడ సబ్ డివిజన్ ఎడిఈలు కోడిరెక్క రవికుమార్, రవీందర్ రెడ్డివిలేఖరులతో మాట్లాడుతూ అన్ని అర్హతలు ఉండి గృహజ్యోతి రాని వినియోగదారులు ప్రజాపాలన దరఖాస్తులో పొందుపరిచిన రేషన్ కార్డు వివరాలు ఆధార్ కార్డు వివరాలు అన్ని మండలాల ఎంపీడీవో ఆఫీస్, మున్సిపాలిటీ ఆఫీసులో సరిచూసుకొని తరువాత మిర్యాలగూడ ఈఆర్ఓ డివిజన్ ఆఫీసు నందు వారి యొక్క ఇంటి కరెంట్ బిల్లు, మండల పరిషత్ ఆఫీసు నుండి పొందిన కంప్యూటర్ రసీదు కరెంట్ ఆఫీసులో చూయించి గృహ జ్యోతి పథకం కింద నమోదు చేయించుకోవాలన్నారు.. జీరో యూనిట్ బిల్లు రానివారు ఎలాంటి ఇబ్బందుల గురికాకుండా ఎంపీడీవో ఆఫీసులో పోర్టల్ లాగిన్ అవుతున్నాయన్నారు. ఇంటి సర్వీస్ నెంబరు రేషన్ కార్డు నెంబరు ఆధార్ కార్డు నెంబరు మొబైల్ నెంబరు మరియొకసారి నమోదు చేయించుకుంటే ప్రతి వినియోగదారుడుకి జీరో బిల్ వస్తున్నది అర్హులైన వినియోగదారులు విద్యుత్ సంస్థకు సహకరించాలని విద్యుత్ అధికారులు కోరారు. సమావేశంలో ఎఈ లు వెంకటేశ్వర్లు, అమర్ సింగ్, వెంకటరెడ్డి, లైన్ ఇన్స్పెక్టర్ మారం శ్రీనివాసలైన్మెన్ సోమాచారి, మురళిమోహన్ పాల్గొన్నారు.

# ఆర్టీసీ ఉద్యగులకు పే స్కేల్ కొరుతు నల్లబ్యాడ్జిలతో ఆందోళన



**మిర్యాలగూడ, మార్చి 1 (నినాదం న్యూస్)**
ఎస్సి, ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ నల్లగొండ రీజియన్ చైర్మన్ కడియం రమేష్ ఆధ్వర్యంలో మిర్యాలగూడ డిపో నల్లగొండ రీజియన్ వ్యాప్తంగా అపాయింట్ డే పేస్కేల్ విషయమై శాంతియుతంగా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లే భాగంలో బ్యాడ్జిలు ధరించి కార్యక్రమం చేశారు. ఫిబ్రవరి 10న రేవంత్ రెడ్డి బాండ్ బకాయిల నిమిత్తమై 280 కోట్లు మంజూరు చేశారని పత్రికల ద్వారా తెలిసినది కానీ ఇంతవరకు ఆ బాండ్ బకాయిలు ఉద్యోగులకు చెల్లించలేదు బాండ్లు ఆఫీసులో ఇవ్వాలని నోటీస్ బోర్డ్ ద్వారా తెలియపరుస్తున్నారు. కొన్ని రీజన్లో మాకు ఎలాంటి ఉత్తర్వులు రాలేదని ఉద్యోగులను అయోమయానికి గురి చేస్తున్నారన్నారు. రాష్ట్రంలోని ప్రతి రీజియన్ ఉద్యోగి శాంతియుత వాతావరణంలో ఇటువంటి కార్యక్రమాలు చేసి మన కోర్కెలు ప్రభుత్వం దృష్టికి వెళ్లేలా కృషి చేయాలన్నారు. మహాలక్ష్మి పథకం ద్వారా ఉద్యోగులు ఎంతో ప్రయాసపడి సంస్థను అభివృద్ధి బాటలో పయనింప చేస్తున్నారు. ఈ పరిస్థితులన్నిటిని గమనించి ప్రభుత్వం ఉద్యోగుల కోర్కెలపట్ల సానుకూలంగా స్పందించాలని ఆశిస్తూ కార్యక్రమంలో ఉద్యోగులు ఏడిసి చలసాని నాగేశ్వరరావు, టిఐ బ్రిటిష్ రెడ్డి, సేఫ్టీ వార్డెన్ టిఎస్ రెడ్డి,డ్రైవర్లు కేవై రెడ్డి, జనార్ధన్, తిప్పర్తిరెడ్డి, కేయన్ రావు, చిల్లేపల్లి రెడ్డి కండక్టర్లు పారిజాత, సైదమ్మ, స్రవంతి, కనకయ్య, నకిరేకల్ సైదులు, చిల్లేపల్లి సోమయ్య, పేరం రోశయ్య, కడియం రమేష్, గ్యారేజీ ఉద్యోగులు పల్లె సుదర్శన్, గణేష్ పాల్గొన్నారు.

# ఘనంగా తరాల అర్చన - వీరేష్ యాదవ్ జన్మదిన వేడుకలు

**కేసముద్రం, మార్చి 1 (నినాదం న్యూస్)**
కేసముద్రం స్టే కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు ప్రభు రాణి ఆధ్వర్యంలో తరాల అర్చన - వీరేష్ యాదవ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది కేసముద్రం పరధి లోని 4 అంగన్ బడి సెంటర్స్ లోని పిల్లల కు అవసరం ఐనా ఆట సామగ్రి కిట్ లను ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో అంగాన్ బడి టీచర్స్ అయాలు పిల్లలు పాల్గొన్నారు అనంతరం పిల్లలకు పండ్ల పంపిణీ చేశారు మరియు పేద వారికి 1క్వింట రైస్ బ్యాగ్ అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు తదితరులు పాల్గొన్నారు.



# పరకాలలో బీఆర్ఎస్ పార్టీ ఖాళీ...

- కాంగ్రెస్ లో భారీ చేరికలు....



**పరకాల, మార్చి 1 (నినాదం న్యూస్)**
పరకాల పట్టణ కేంద్రంలో మరియు రూరల్ పరిధిలో టిఆర్ఎస్ పార్టీ వీడి కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు మొదలయ్యాయి. శుక్రవారం పరకాల పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పరకాల మాజీ శాసనసభ్యులు మొలుగూరి బిక్షపతి ఆధ్వర్యంలో సుమారు బి ఆర్ ఎస్ పార్టీ ముఖ్య నాయకులు 200 మందికి పైగా కాంగ్రెస్ కండువా కప్పుకోవడం జరిగింది వారిని ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి సాధారంగా ఆహ్వానించి పార్టీ కండువ వేసి పార్టీలోకి ఆహ్వానించారు .. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్లమెంటు ఎన్నికల్లో ప్రతి కాంగ్రెస్ కార్యకర్త సైనికుడిలా పనిచేసి కాంగ్రెస్ గెలుపు కోసం కృషి చేయాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దొమ్మటి సాంబయ్య. గన్నోజు శ్రీనివాస చారి. మండల ఎంపీపీ స్వర్ణలత. పరకాల పట్టణ శాఖ అధ్యక్షులు కొయ్యడ శ్రీను. మండల అధ్యక్షులు కట్కూరి దేవేందర్ రెడ్డి. నడికుడ మండల అధ్యక్షులు బుర్ర దేవేందర్ గౌడ్. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వయో వృద్ధులకు వికలాంగులకు ట్రై సైకిళ్ల పంపిణీ

**పరకాల, మార్చి 1 (నినాదం న్యూస్)**
కల పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వయోవృద్ధులకు వికలాంగులకు ట్రై సైకిల్ పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది.. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి హాజరై ట్రై సైకిల్లు పంపిణీ చేయడం జరిగింది. అనంతరం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు వారం రోజులు నిర్వహించడం జరుగుతుందని తెలంగాణ రాష్ట్రానికి మహిళలే మహారాణులని ఎమ్మెల్యే కొనియాడారు అనంతరం అంగన్వాడి సిడిపిఓ భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే రేవూరి బేటి బచావో ..బేటి పడావో.. క్యాలెండర్ ఆవిష్కరించారు. అనంతరం ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అంగన్వాడీ టీచర్లను ఆయాలను సన్మానించారు. బాల్య వివాహాలపై గ్రామాలలో సఖి కేంద్రాల అవగాహన సదస్సులు చాలా గొప్పవని వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీపీ స్వర్ణలత జీవన్ కౌన్సిలర్ పంచగిరి జయమ్మ హరి. కాంగ్రెస్ పరకాల పట్టణ అధ్యక్షులు శ్రీనివాస్ పరకాల మండల అధ్యక్షులు కట్కూరి దేవేందర్ రెడ్డి నడి కూడ మండల అధ్యక్షులు బుర్ర దేవేందర్ గౌడ్ మరియు పలువురు అంగన్వాడీ టీచర్స్ ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# మున్సిపల్ చైర్‌పర్సన్‌కు శుభాకాంక్షలు తెలిపిన వివిధ పార్టీల నాయకులు

**సుల్తానాబాద్, మార్చి 1 (నినాదం న్యూస్)**
సుల్తానాబాద్ మున్సిపాలిటీ చైర్ పర్సన్‌గా గాజుల లక్ష్మి రాజమల్లు ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు విజ్జగిరి సంజీవ్, బీజెపి నాయకులు పంతంగి శ్రీకాంత్, కాంగ్రెస్ నాయకులు అరెల్లి వేణు గౌడ్ మర్యాదపూర్వకంగా తన నివాసంలో కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.
ఈ సందర్భంగా చైర్ పర్సన్ గాజుల లక్ష్మీరాజమల్లు మాట్లాడుతూ సుల్తానాబాద్ మున్సిపాలిటీ అభివృద్ధి కృషి చేస్తానన్నారు. ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించడమే లక్ష్యంగా పని చేస్తానని తెలిపారు. ప్రజలకు ఏ ఇబ్బందులు తలెత్తకుండా చూసుకుంటానని హామీ ఇచ్చారు.



# నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన శ్రీనివాస్ రెడ్డి



**మహేశ్వరం, ఫిబ్రవరి 1( నినాదం న్యూస్):** రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి జర్నలిస్టుల అవసరాలు, వారికి అందాల్సిన సంక్షేమం గురించి పూర్తిగా అవగాహన ఉందని, తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ గా పదవి బాధ్యతలు తీసుకున్న, కె. శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్, సురవరం ప్రతాపరెడ్డి ఆడిటోరియంలో జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతూ, తనను చైర్మన్ గా నియమించిన ముఖ్యమంత్రిని రెండు రోజుల క్రితం కలసి ధన్యవాదాలు తెలిపిన సందర్భంలో రాష్ట్ర జర్నలిస్టుల సమస్యల గురించి క్షుణ్ణంగా చర్చించినట్లు తెలిపారు.జర్నలిస్టులకు ఇవ్వాల్సిన ఇండ్ల స్థలాల విషయంలో రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లకు ప్రభుత్వ స్థలాలను గుర్తించవలసిందిగా ప్రభుత్వం ఆదేశాలు ఇస్తున్న దని తెలిపారు.హైదరాబాద్ లోని జవహర్ లాల్ నెహ్రూ జర్నలిస్టు హౌసింగ్ సొసైటీ సభ్యులు ఒక్కొక్కరు తమకు రావలిసిన ఇళ్ల స్థలాల కోసం 17 సంవత్సరాల క్రితం రెండున్నర లక్షల రూపాయలు కట్టారని, వారికి ఇవ్వాల్సిన ఇంటి స్థలాలు వెంటనే ఇవ్వడానికి కృషి చేస్తానని అన్నారు. గత 17 సంవత్సరాల లో దాదాపు 60 మంది జర్నలిస్టులు ఇంటి స్థలాలు అందకుండానే చనిపోయారని గుర్తు చేశారు. హైదరాబాద్ లో పనిచేస్తున్న జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఒకే చోట కాకుండా నగరానికి నాలుగు వైపుల గుర్తించి ఎవరికి ఎక్కడ ఇష్టముంటే అక్కడనే ఇస్తే బాగుంటుందని అన్నారు.జర్నలిస్టులకు ప్రభుత్వం ఇచ్చిన హెల్త్ కార్డులు అన్ని ఆసుపత్రులలో పనిచేసే విధంగా ఆదేశాలు ఇచ్చేలా కృషి చేస్తానని అన్నారు. లేదా జర్నలిస్ట్ కూడా కొంత సొమ్మును హెల్త్ కార్డు కోసం కట్టి మంచి చికిత్స అన్ని ఆసుపత్రులలో పొందే విధంగా ప్రయత్నిస్తామని అన్నారు. రాష్ట్రంలో అర్హత ఉన్న ప్రతి జర్నలిస్టుకు అక్రిడిటేషన్, ఇంటి స్థలం, హెల్త్ కార్డు వచ్చేలా కృషి చేస్తామని తెలిపారు. ముఖ్యమంత్రి గారి ముఖ్య పౌర సంబంధాల అధికారి, అయోధ్య రెడ్డి, జర్నలిస్ట్ పక్షపాతి అని, ఆయన సహకారంతో జర్నలిస్టులకున్న సమస్యలను అధిగమించడానికి కృషి చేస్తానని అన్నారు. పత్రిక యాజమాన్యాలను పక్కనపెట్టి పత్రికా విలేకరులు జర్నలిజం ప్రమాణాలను పెంచడానికి కృషి చేయాలని అన్నారు. ప్రజల నుండి వ్యతిరేకత వస్తున్నది కనుక విలేకరులు జాగ్రత్తగా రిపోర్టింగ్ చేసి ప్రజా పక్షపాతిగా పనిచేయాలన్నారు.

ఇండ్ల స్థలాల విషయంలో న్యాయపరమైన ఇబ్బందులు ఉంటే అడ్వకేట్ జనరల్ సలహా తో పరిష్కరించుకోవాలని ముఖ్యమంత్రి సలహా ఇచ్చారని అన్నారు. మీడియా అకాడమీ కి కావాల్సిన బడ్జెట్, కార్యాలయానికి కావాల్సిన భవనం, అవసరమైన సిబ్బంది, అన్ని సౌకర్యాలు అందించే ఏర్పాట్లు చేయాలని ముఖ్యమంత్రి తన ముఖ్య కార్యదర్శిని ఆదేశించారని తెలిపారు.

ముఖ్యమంత్రి గారి ముఖ్య పౌర సంబంధాల అధికారి, అయోధ్య రెడ్డి మాట్లాడుతూ జర్నలిస్టులకు ఇవ్వాల్సిన ఇండ్ల స్థలాల విషయంలో కొంత కాలయాపన జరిగిన విషయం వాస్తవమని, వారికి గౌరవప్రదంగా రావలసిన ఇళ్ల స్థలాలు ఇవ్వడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి సానుకూలంగా ఉన్నారని అన్నారు, త్వరలోనే దీనిని పరిష్కరించాలన్నదే ప్రభుత్వ ఆలోచన అని తెలిపారు. సమాచార పౌర సంబంధాల శాఖ, ప్రత్యేక కమిషనర్, హనుమంతరావు మాట్లాడుతూ జర్నలిజం లో పుట్టి, పెరిగి వారి అవసరాల గురించి క్షణం క్షణం ఆలోచించే వ్యక్తి శ్రీనివాసరెడ్డి, మీడియా అకాడమీ చైర్మన్ గా రావడం జర్నలిస్టుల అదృష్టమని అన్నారు. సమాజంకోసం తపించే వ్యక్తి జర్నలిస్ట్ అని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. మానవీయ కథనాలు ఎన్నో రాసి ప్రభుత్వం దృష్టికి, సమాజం ఉన్న లోటుపాట్లను తెచ్చేవాడు జర్నలిస్టు, అట్టి సమాజసేవకుడికి సదుపాయాలు కల్పించడానికి, అధికారిగా తన బాధ్యతలు నిర్వర్తి స్తానని అన్నారు.

# రాపిడ్ యాక్షన్ ఫోర్స్ భద్రతా బలగాల మార్చ్



**సిర్పూర్, మార్చి 01(నినాదం న్యూస్):** కొమురం భీం జిల్లా ఎస్పీ కే సురేష్ కుమార్ ఆదేశాల మేరకు కాగజ్ నగర్ పట్టణంలో రాపిడ్ యాక్షన్ ఫోర్స్ భద్రతా బలగాలు శుక్రవారం మార్చ్ నిర్వహించాయి. కాగజ్‌నగర్ పట్టణంలోని పాత ఫారెస్ట్ చెక్ పోస్ట్ వద్ద నుండి రాపిడ్ యాక్షన్ ఫోర్స్ కేంద్ర భద్రత బలగాల మార్చ్ ను కాగజ్ నగర్ డీఎస్పీ కరుణాకర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ మార్చ్ పెట్రోల్ పంపు పాత ఫారెస్ట్ చెక్ పోస్ట్ నుండి మొదలై ఎన్టీఆర్ చౌరస్తా, రాజీవ్ చౌక్, అంబేద్కర్ చౌరస్తా, పొట్టి శ్రీరాములు చౌరస్తా, సంఘం బస్తి మీదుగా సర్ సిల్క్, విజయబస్తి, ఈద్గా వరకు కొనసాగింది.అనంతరం డీఎస్పీ కరుణాకర్ మాట్లాడుతూ... ఫెమిలైజేషన్ ఎక్సర్సైజ్ లో భాగంగా ఈ మార్చ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సమాజంలో శాంతిభద్రతలను కాపాడడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, ప్రజలంతా శాంతియుతంగా, సామరస్యంగా ఉండేందుకు మార్చ్ నిర్వహించామని అన్నారు. త్వరలోఎన్నికలు నిర్వహిస్తున్న నేపథ్యంలో ఎలాంటి వర్గ భేదాలు అల్లర్లు లేకుండా ఉండేందుకు జిల్లాలో ఆయా ప్రాంతాలలో అవగాహన సదస్సులు, కవాతు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కాగజ్‌నగర్ పట్టణంలో ఎవరైనా చట్టవిరుద్ధంగా ప్రవర్తించినా, గొడవలు సృష్టించాలని చూసినా, అట్టి వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఎ.ఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ జితేందర్ నందవార్, ఇన్స్పెక్టర్స్ ప్రధాన్ ,రమేష్ కుమార్, కాగజ్‌నగర్ టౌన్ సిఐ శంకరయ్య, ఎస్ఐ లు శ్రీకాంత్, అంజయ్య ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## శాధిఖానా స్థలం కబ్జాపై ఎమ్మెల్యేకు వినతి



**మంచిర్యాల ప్రతినిధి మార్చి 1 (నినాదం న్యూస్):** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని షాదీఖానా స్థలం కబ్జా విషయమై మాజీ మున్సిపల్ చైర్మన్ మత్తమారి సూరిబాబు ఆధ్వర్యంలో స్థానిక ముస్లిం మైనార్టీ నాయకులు హైదరాబాద్ ప్రజాభవన్ లో శుక్రవారం ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు.అనంతరం బెల్లంపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు గడ్డం వినోద్ నివాసంలో ఆయనకు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతు పట్టణంలోని షాదీఖానా స్థలం కబ్జా విషయమై బెల్లంపల్లి ఆర్డీవో తో మాట్లాడి షాదీఖానా స్థలాన్ని కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకొని,షాదీఖానా స్థలం మైనారిటీలకు అప్పగించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.వినతిపత్రం అందజేసిన వారిలో మాజి టిపిసిసి మైనారిటీ సెల్ కో ఆర్డినేటర్ అన్వర్ ఖాన్,నాయకులు అమానుల్లా ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం

**రామగిరి (పెద్దపల్లి జిల్లా) మార్చి 01 నినాదం న్యూస్:** రామగిరి మండలం కల్వచర్ల గ్రామానికి చెందిన బత్తిని నర్సయ్య డయాలసిస్ సమస్యతో బాధపడుతున్నారానే విషయం తెలియగానే మాజీ జెడ్పీటీసీ గంట వెంకటరమణ రెడ్డి సహాయం చేయాలని నిర్ణయం తీసుకొని లైన్స్ క్లబ్ సెంటినరికాలనీ వారి దృష్టికి తీసుకొచ్చిన వెంటనే లైన్స్ క్లబ్ డైరెక్టర్స్ డాక్టర్ శరణ్య మారుతి యాదవ్ మరియు బెల్లం శ్రీనివాస్ స్పందించి సహాయం చేయడానికి ముందుకు రాగా వెంటనే మాజీ జడ్పిటిసి గంట వెంకటరమణ రెడ్డి మరియు లైన్స్ క్లబ్ సభ్యుల సహకారంతో వారి కుటుంబానికి 5000 రూపాయలు, నిత్యవసర సరుకులు అందించడం జరిగింది. అనంతరం మాట్లాడుతూ లైన్స్ క్లబ్ సభ్యులు అత్యవసర పరిస్థితుల్లో ఉన్న వారికి సహాయం చేయడానికి వీలైనంతవరకు సిద్ధంగా ఉంటారని ,విషయం తెలిపిన వెంటనే స్పందించిన లైన్స్ క్లబ్ డైరెక్టర్స్ డాక్టర్ శరణ్య మారుతి యాదవ్, బెల్లం శ్రీనివాస్ కు కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో లైన్స్ క్లబ్ సభ్యులు కళాధర్ రెడ్డి, తీగల శ్రీధర్,నవీన్ పాల్గొన్నారు.



## సున్నా కరెంటు బిల్లులు



**అల్వాల్, మార్చి ( నినాదం న్యూస్):** అల్వాల్ సర్కిల్లో 0 కరెంట్ బిల్లులు వినియోగదారులకు ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్. సుచింద్రనాథ్ డి ఈ. సిహెచ్ శ్రీరామ చారి ఏ డి ఈ పి ఎన్ జగదీష్ సాయి ఏఈ. శివనగర్ కాలనీలో వెంకటాపురం డివిజన్ ఎలక్ట్రిసిటీ 200 యూనిట్ల గృహజ్యోతి పథకం కింద లబ్ధిదారులందరికీ జీరో బిల్స్ లబ్ధిదారుల అందజేశారు.ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజిగిరి డిస్ట్రిక్ట్ జనరల్ సెక్రెటరీ జి కృష్ణ గౌడ్ , తదితరులు పాల్గొన్నారు.

## చిట్టి గ్రూప్ ఆధ్వర్యంలో చొప్పదండిలో చలివెంద్రం ప్రారంభం...



**చొప్పదండి మార్చి 1(నినాదం న్యూస్)** పట్టణంలోని ప్రధాన రహదారి మార్గంలో చిట్టి గ్రూప్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రంను మున్సిపల్ కమిషనర్ కీర్తి నాగరాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొంతమంది మిత్రులు కలిసి గత నాలుగు సంవత్సరాలుగా ఇలాంటి చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. అలాగే దాత నిజానపురం చందు సహకారంతో 300 మందికి మజ్జిగ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో చిట్టి గ్రూప్ సభ్యులు మహేశుని మల్లేశం, జిట్టా కుమార్, మహమ్మద్ చాంద్ పాషా, వొదెల రవికాంత్, అమరగొండ శ్రీనివాస్, పొన్నం శ్రీనివాస్, మున్సిపల్ మేనేజర్ ప్రశాంత్ కుమార్, పట్టణ యువకులు పాల్గొన్నారు.

## భూ సమస్యలపై రెవెన్యూ అధికారుల స్పెషల్ డ్రైవ్





**భీమదేవరపల్లి మార్చి1 (నినాదం న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం ఆదేశా లతో భూమి సమస్యల పరిష్కారాలనికి ధరణి పోర్టల్లో పెండింగ్లో ఉన్న ధరఖాస్తులను గ్రామస్థాయిలో రెవెన్యూ అధికారులు వరిశీలిస్తున్నారు. శుక్రవారం హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని ధర ణిలో రైతుల పెండింగ్ ధరఖాస్తుల వరిశీలన మొదలైంది. ఈనెల 9వ రకు మండలంలో మూడు బృందాలుగా ఏర్పడిన రెవెన్యూ అధికా రులు, సిబ్బంది గ్రామాలకు వెళ్లి దరఖాస్తులపై విచారించి నివేదికలు తయారు చేస్తారని తహసీల్దార్ ఆర్. ప్రవీణ్ కుమార్ తెలిపారు. తొలి రోజు తహసీల్దార్ కొత్తపల్లిలో 120 దరఖాస్తులు, డిప్యూటీ తహసీల్దార్ శ్యామ్ గట్లనర్సింగాపూర్లో 22, రెవెన్యూ ఇన్స్పెక్టర్ నరసింహా మాణిక్యాపూర్లో 22 ధరఖాస్తులపై విచారణ జరిపారు. నిషేధిత భూములు, వారసత్వం వంటి 33 రకాల ధరఖాస్తులను పరిశీలిస్తున్నట్లు తెలిపారు. నేడు ములుకనూరుతో పాటు మరో రెండు గ్రామాలలో పెండింగ్ దరఖాస్తుల విచారణ కొనసాగుతుందని వెల్లడించారు. ఇందులో సీనియర్ అసిస్టెంట్ చీమన్ నాయక్, రెవెన్యూ ఇన్స్పెక్టర్స్, నరసింహ, రాజు, సర్వేయర్ సురేందర్ ఉన్నారు.

## జీరో బిల్లులను అందజేసిన చైర్మన్ భార్గవ్, మాజీ చైర్పర్సన్ నాగలక్ష్మి



**మిర్యాలగూడ మార్చి 1 (నినాదం న్యూస్):** గృహజ్యోతి పథకం ద్వారా మిర్యాలగూడ పట్టణంలో 200 యూనిట్ల లోపు విద్యుత్ వినియోగించుకునే వినియోగదారులకు ప్రయోజనం పొందుతున్న గృహ వినియోగదారులకు "జీరో" బిల్లులను శుక్రవారం సాయంత్రం మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్, మాజీ మున్సిపల్ ఛైర్ పర్సన్ తిరునగరు నాగలక్ష్మి భార్గవ్ లు అందజేశారు. పట్టణం లోని వార్డులలో ఇంటింటికి తిరిగి అర్హులైన గృహ వినియోగదారులకు జీరో బిల్లులను చైర్మన్ భార్గవ్ మాజీ చైర్పర్సన్ నాగలక్ష్మి, విద్యుత్ టౌన్ 1 ఏఈ వెంకట్ రెడ్డి తో కలిసి అందజేశారు. ఈ కార్యక్రమంలో లైన్ మెన్ జనార్ధన్, హెల్పర్ మునీర్, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మార్చ్ ఫ్లాగ్ నిర్వహించిన రాపిడ్ యాక్షన్ ఫోర్స్ బలగాలు



**కరీంనగర్, మార్చి 1(నినాదం న్యూస్ ):** ఫెమిలైజేషన్ ఎక్సర్సైజ్ లో భాగంగా కరీంనగర్ కు విచ్చేసిన రాపిడ్ యాక్షన్ ఫోర్స్ బలగాలతో శుక్రవారం నాడు కరీంనగర్ టౌన్ డివిజన్ లోని గతంలో జరిగిన సంఘటనల ఆధారంగా గుర్తించిన పలు సమస్యాత్మక ప్రాంతాల్లో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ ఫ్లాగ్ మార్చినందు ఆర్ఏఎఫ్ బలగాలతో పాటు స్థానిక పోలీసులు స్పెషల్ యాక్షన్ టీం పోలీసులు పాల్గొన్నారు. కరీంనగర్ తెలంగాణ చౌక్ నుండి ప్రారంభమైన ఈ ఫ్లాగ్ మార్చ్ గీతాభవన్ నుండి గోదాం గడ్డ , కాశ్మీర్ గడ్డ రైతు బజార్ వరకు తరువాత కిసాన్ నగర్ , హుస్సేనిపుర ప్రాంతాల్లో కొనసాగింది. రానున్న పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా రాపిడ్ యాక్షన్ ఫోర్స్ సేవలు వినియోగించనున్నామని కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి తెలిపారు. ఈ కార్యక్రమంలో రాపిడ్ యాక్షన్ ఫోర్స్ అడిషనల్ కమాండెంట్ బిస్వ రంజన్ సాహు అడిషనల్ డీసీపీ సి రాజు, ఏసీపీ నరేందర్,, ఇన్స్పెక్టర్ లు రవీంద్ర రోషన్ ఆర్.ఏ.ఎఫ్ లలితగోప్ నారాయణ్ ఆర్ ఏ ఎఫ్ వెంకటేష్ , శ్రీనివాస్ , సురేష్, ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కుల పంపిణీ

- **అవినీతి లేని పాలనను అందిస్తాం**
- **పేద ప్రజల సంక్షేమం ధ్యేయంగా పనిచేస్తున్న**
- **భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి మార్చి 1 (నినాదం న్యూస్):** అవినీతి లేని పాలనను అందిస్తామని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ పున్నం లక్ష్మీ రవి ఆధ్వర్యంలో రేగొండ, గోరుకొత్తపల్లి మండలాల లోని పలు గ్రామాలకు చెందిన 151 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులను పంపించేశారు. ఈ కార్యక్రమానికి భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ముఖ్యఅతిథిగా చెక్కులను అందజేశారు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో సత్యనారాయణ రావు మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. గత పాలకుల కంటే భిన్నంగా అభివృద్ధి చేస్తున్నామని అన్నారు. పార్టీలకతీతంగా ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందిస్తామని తెలిపారు. ఎవ్వరు కూడా ఒక్క రూపాయి ఖర్చు పెట్టకుండా ప్రభుత్వ పథకాలు అందిస్తామన్నారు. ఎవరు అవినీతికి పాల్పడ్డ తమ దృష్టికి తీసుకురావాలని అన్నారు. వర్షాకాలంలో భారీ వర్షాలకు తెగిన చెరువులకు, కుంటలకు మరమ్మత్తులు చేసేందుకు నిధులు మంజూరు చేయించానని తెలిపారు. వచ్చే వర్షాకాలం సీజన్ లోపు మరమ్మత్తు పనులు అన్ని చేపిస్తానని హామీ ఇచ్చారు. ప్రభుత్వ జిల్లా వైద్యశాలలో 16 కోట్ల రూపాయలతో మిషనరీలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ లు సత్యనారాయణరావు, వీరభద్రం, ఎంపీడీవో వెంకటేశ్వర్లు, ఎంపీటీసీలు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

# అభయహస్తం కింద అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు

## అర్హులైన ప్రతి ఒక్కరికి లబ్ది చేకూరేలా చర్యలు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంత కుమారి.





**నల్గొండ బ్యూరో, మార్చి 1(నినాదం న్యూస్ ):** రాష్ట్ర ప్రభుత్వం అభయహస్తం కింద అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికి లబ్ది చేకూరేలా కృషి చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఏ.శాంతికుమారి జిల్లా కలెక్టర్లకు సూచించారు. శుక్రవారం నాడు ఆమె డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ రవిగుప్తా, రాష్ట్ర ఉన్నత అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లు, పోలీసు సూపరింటెండెంట్లతో ప్రజాపాలన సేవా కేంద్రాల ఏర్పాటు, వాటి పనితీరు, అలాగే ఇంటర్మీడియట్, పదవ తరగతి పరీక్షల నిర్వహణపై సమీక్ష నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ మహాలక్ష్మి, గృహజ్యోతి పథకాల ద్వారా అర్హత కలిగిన వారందరు ప్రయోజనం పొందేలా అన్ని ఎంపీడీఓ కార్యాలయాలు, మున్సిపల్ వార్డు ఆఫీసులలో సత్వరమే ప్రజాపాలన సేవా కేంద్రాలను వెంటనే నెలకొల్పాలని ఆదేశించారు. ప్రజాపాలన కార్యక్రమం సందర్భంగా దరఖాస్తులు చేసుకోలేకపోయిన అర్హులైన వారితో పాటు, దరఖాస్తులలో సరైన వివరాలు నమోదు చేయని వారి కోసం ప్రజాపాలన సేవా కేంద్రాలు పని చేయాలని సూచించారు. కేంద్రాలలో ఇంటర్నెట్ సదుపాయంతో కూడిన కంప్యూటర్ ఏర్పాటు చేస్తూ, డేటా ఎంట్రీ ఆపరేటర్ ను నియమించాలని, కార్యాలయాల పని దినాలలో ప్రతి రోజు ఉదయం 10.30 నుండి సాయంత్రం 5.00 గంటల వరకు ప్రజా పాలన సేవ కేంద్రాలు తెరిచి ఉంచాలన్నారు. ప్రజాపాలనలో దరఖాస్తులు చేసుకోలేకపోయిన వారి కోసం కొత్తగా దరఖాస్తులు చేసుకునేందుకు వీలుగా అభయహస్తం దరఖాస్తు ఫారాలను ప్రజాపాలన సేవా కేంద్రాలలో అందుబాటులో ఉంచాలని, అదే విధంగా సరైన రీతిలో వివరాలను పొందుపర్చలేకపోయిన దరఖాస్తుదారుల వివరాలను సరిచేస్తూ ఆన్లైన్లో అప్ డేట్ చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా వంట గ్యాస్ ఏజెన్సీ పేరు, వినియోగదారుడి నెంబరు, రేషన్ కార్డు వివరాలు, మొబైల్ నెంబరు తదితర వాటిని సరిచేస్తూ ఆన్లైన్లో నమోదు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రస్తుతం జరుగుతున్న ఇంటర్మీడియట్ తో పాటు, త్వరలో ప్రారంభం కానున్న పదవ తరగతి వార్షిక పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. ఏ చిన్న తప్పిదాలు, అవాంఛనీయ ఘటనలకు సైతం తావులేకుండా కట్టుదిట్టంగా వ్యవహరించాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ పరీక్షా కేంద్రాలలోకి సెల్ ఫోన్లను అనుమతించకూడదని, కాపీయింగ్ కు ఆస్కారం లేకుండా గట్టి చర్యలు చేపట్టాలని, నిర్లక్ష్యానికి తావిస్తూ, అక్రమాలకు ఆస్కారం కల్పించే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. పరీక్షల నిర్వహణ తీరును అనునిత్యం సమీక్షిస్తూ, పరీక్షలు ముగిసేంత వరకు ఎంతో జాగరూకతతో వ్యవహరించాలని కలెక్టర్లకు సూచించారు. ప్రతి పరీక్షా కేంద్రం వద్ద పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని, కాపీయింగ్ జరిగేందుకు అవకాశం ఉన్న సెంటర్ల వద్ద అదనపు సిబ్బందిని నియమించాలని పోలీస్ కమిషనర్లు, ఎస్పీలకు సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ హనుమంతు కే. జెండగే, డిప్యూటీ పోలీస్ కమీషనర్ రాజేష్ చంద్ర, జిల్లా విద్యా శాఖ అధికారి కే. నారాయణ్ రెడ్డి, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి సి.రమణి, అధికారులు పాల్గొన్నారు.

# రెండు గ్యారెంటీలకు సంబంధించి సేవా కేంద్రాలు ఏర్పాటు చేయాలి

## రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంత కుమారి

**నల్గొండ బ్యూరో.మార్చి 1(నినాదం న్యూస్ ):** ప్రభుత్వం ప్రకటించిన మరో రెండు గ్యారెంటీలకు సంబంధించి ప్రజా పాలన దరఖాస్తులలో వివరాలను సరి చేసేందుకు అన్ని ఎంపీడీవో కార్యాలయాలు, మునిసిపల్ వార్డులలో "సేవా కేంద్రాలను" ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఏ. శాంతి కుమారి అన్నారు. శుక్రవారం ఆమె హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు, జిల్లా ఎస్పీలతో ఇంటర్మీడియట్, పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు, ప్రజాపాలన సేవా కేంద్రాల ఏర్పాటుపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ప్రజా పాలన సందర్భంగా లబ్ధిదారుల నుండి స్వీకరించిన దరఖాస్తులలో ఏదైనా కారణం చేత వివరాలు ఇవ్వని, ప్రత్యేకించి గృహజ్యోతి, మహాలక్ష్మి పథకాల కు సంబంధించి ఎల్పిజి గ్యాస్ కనెక్షన్ నంబరు, విద్యుత్ వినియోగదారు నంబరు ఇవ్వనట్లయితే ఇప్పుడు ఏర్పాటు చేసే సేవ కేంద్రాల ద్వారా సమాచారాన్ని సరిచేయాలని తెలిపారు.ప్రజాపాలనలో దరఖాస్తు చేయని వారు ఇప్పుడు ఇవ్వవచ్చని చెప్పారు. ఇందుకుగాను అన్ని ఎంపీడీవో కార్యాలయాలు, మున్సిపల్ వార్డులలో సేవా కేంద్రాలను ఏర్పాటు చేయాలని, సదరు సేవా కేంద్రాలలో



ఒక డిటిపి ఆపరేటర్, ఇంటర్నెట్ సౌకర్యాన్ని ఏర్పాటు చేసి దరఖాస్తులలో తప్పులను సరిచేయాలని సూచించారు. రానున్న మూడు రోజుల్లో ఈ కార్యక్రమాన్ని పూర్తి చేయాలని ఆమె తెలిపారు.ఇంటర్మీడియట్, పదవ తరగతి పరీక్షలకు సంబంధించి ఏలాంటి లీకేజీ, మాల్ ప్రాక్టీస్ లేకుండా చూసుకోవాలని అన్నారు. పరీక్ష కేంద్రాల్లోకి ఎట్టి పరిస్థితులలో మొబైల్ ఫోన్ ను అనుమతించవద్దని, మొబైల్ ఫోన్లు పరీక్ష కేంద్రానికి బయట ఉంచాలని ,ఒకవేళ ఎక్కడైనా పరీక్ష కేంద్రాల్లో పొరపాట్లు జరిగినట్లయితే సంబంధిత పరీక్ష కేంద్రాల చీఫ్ సూపరింటిండెంట్ బాధ్యత వహించాల్సి ఉంటుందని తెలిపారు. పరీక్షల సందర్భంగా ఏలాంటి ఇబ్బందులు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, ముఖ్యంగా పరీక్షలకు సంబంధించి వచ్చే అపోహలు,అవాస్తవల పై తక్షణమే స్పందించేందుకు జిల్లా స్థాయిలో క్విక్ రెస్పాన్స్ టీమ్ లను ఏర్పాటు చేయాలని, జిల్లా కలెక్టర్ ,జిల్లా ఎస్పీలు వీటి పై స్పందించి సరైన సమాచారం అందించాలని, ఇందుకుగాను సరైన నియంత్రణ చర్యలను చేపట్టాలని అన్నారు .పరీక్షలపై జిల్లా కలెక్టర్లు ప్రతిరోజు సమీక్షించాలని చెప్పారు.రాష్ట్ర డి జి పి రవి గుప్తా మాట్లాడుతూ అన్ని పరీక్ష కేంద్రాల వద్ద గట్టి బందోబస్తు ఏర్పాటు చేయాలని, మొబైల్ ఫోన్ల విషయంలో పోలీసు అధికారులు ఖచ్చితంగా వ్యవహరించాలని, ఎట్టి పరిస్థితుల్లో మొబైల్ ఫోన్ లను సెంటర్లలోకి అనుమతించవద్దని, అదేవిధంగా సమస్యత్మక పరీక్ష కేంద్రాల విషయంలో మరింత ఎక్కువ శ్రద్ధ తీసుకోవాలని అన్నారు.రాష్ట్ర విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ వెంకటేశం మాట్లాడారు. కాగా ఈ వీడియో కాన్ఫెరెన్స్ కు జిల్లా నుండి జిల్లా కలెక్టర్ దాసరి హరి చందన, జిల్లా ఎస్పీ చందన దీప్తి, జెడ్పి సీఈవో ప్రేమ్ కరణ్ రెడ్డి, డిపి ఓ మురళి, డీఈఓ బిక్షపతి, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి దస్రు నాయక్, ఇతర అధికారులు, తదితరులు హాజరయ్యారు.

# 38 నిమిషాలలో ముగిసిన మున్సిపల్ సర్వసభ్య సమావేశం

**త్వరలోనే మున్సిపాలిటీ లో జరిగిన అవినీతిని బయటపెడతాం.**

**మీడియా సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ కౌన్సిలర్లు.**

**జమ్మికుంట, మార్చి1(నినాదం న్యూస్)** జమ్మికుంట మున్సిపల్ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన మున్సిపల్ సర్వసభ్య సమావేశాన్ని 38 నిమిషాల్లోనే ముగించడంతో కాంగ్రెస్ పార్టీకి చెందిన 14 మంది కౌన్సిలర్లు తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మీడియాతో



మాట్లాడుతూ...జమ్మికుంట మున్సిపాలిటీ లో సర్వసభ్య సమావేశం శుక్రవారం ఉదయం 11 గంటలకు సమావేశమని తమకు సమాచారం ఇచ్చారని అన్నారు. తాము 38 నిమిషాలు ఆలస్యంగా ఛాంబర్ లోకి వెళ్లేసరికి సమావేశం ముగించినట్లు చెప్పడం జరిగిందన్నారు. కమిషనర్ ను పిలిచి అడిగితే 11 సభ్యులతో యేజెండ పూర్తీ చేశామని తమకు చెప్పారన్నారు. 38 నిమిషాలలో కనీసం యేజెండ కూడా చదవకుండా సమావే శాన్ని పూర్తి చేయడమేంటని ప్రశ్నించారు. ఏజెం డాలో నిధులు దుర్వినియోగం చేశారని ఆరోపించారు. ప్రతిసారీ మీటింగ్ పెట్టినప్పుడు గంట రెండు గంటల పాటు జరిగే సర్వసభ్య సమావేశం ఇప్పుడు 38 నిమిషాలలో పూర్తి చేయడమేంటని ప్రశ్నించారు. మున్సిపల్ కార్యాలయంలో అవినీతికి పాల్పడిన ప్రతి ఒక్కరి మీద చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# ప్రభుత్వ కార్యక్రమంలో ప్రైవేట్ వ్యక్తులు

**- నిధులు సింగరేణివి, నిర్వహణ కేవీకేది**

**- ప్రోటోకాల్ ను ఉల్లంఘించిన అధికారులు**

**- రాజకీయ పార్టీల ప్రతినిధులను వేదికపై కూర్చోబెట్టిన వైనం**

**- కేవీకే అధికారులపై కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తామంటున్న బీఆరెస్ నాయకులు**

**రామగిరి (పెద్దపల్లి జిల్లా) మార్చి 01 నినాదం న్యూస్:** ప్రభుత్వ కార్యక్రమంలో ప్రోటోకాల్ ఉల్లంఘించి ప్రైవేట్ వ్యక్తులను వేదికపైన కూర్చోబెట్టిన సంఘటన శుక్రవారం రామగిరి మండలంలోని రత్నాపూర్ లో చోటు చేసుకుంది. సింగరేణి సీఎస్ఆర్ నిధులతో కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమాన్ని రత్నాపూర్ రైతు వేదికలో ఏర్పాటు చేశారు. కాగా ఈ కార్యక్రమానికి ముఖ్య ఆతిథులుగా ప్రజాప్రతినిధులను, సింగరేణి అధికారులను పిలవాల్సిన కేవీకే అధికారులు



అత్యుత్సాహం ప్రదర్శించి ప్రోటోకాల్ ఉల్లంఘించి కాంగ్రెస్ నాయకులు తొట్ల తిరుపతియాదవ్, రొడ్డ బాపన్నలను వేదికపై కూర్చోబెట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అప్పుడే అధికార దుర్వినియోగం ప్రారంభమవగా ప్రోటోకాల్ ఉల్లంఘన పట్ల కేవీకే అధికారులపై కలెక్టర్ కు ఫిర్యాదు చేయనున్నట్లు బీఆరెస్ నాయకులు పేర్కొన్నారు.

# 21వ డివిజన్‌లో పర్యటించిన మేయర్ సునీల్ రావు

**ఎస్ డబ్లుజీ డ్రైనేజీ పైపులైన్ అభివృద్ధి పనులకు భూమీ పూజ చేసిన మేయర్**

**8 విలీన గ్రామాల డివిజన్లలో చాలా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి ప్రజలకు సౌకర్యాలు కల్పిస్తున్నాం**

**మా పాలకవర్గం కరీంనగర్ అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తుంది.**

**కరీంనగర్, మార్చి 1(నినాదం న్యూస్ )** కరీంనగర్ అభివృద్ధే ధ్యేయంగా మా పాలకవర్గం పని చేస్తుందని నగర మేయర్ యాదగిరి సునీల్ రావు అన్నారు. కరీంనగర్ అభివృద్ధి లో భాగంగా శుక్రవారం రోజు 21 వ డివిజన్ ఆరెపల్లిలో పర్యటించారు. కార్పోరేటర్ జంగిలి సాగర్ తో కలిసి నగరపాలక సంస్థ కు చెందిన నిధులతో ఎస్ డబ్లుజీ డ్రైనేజీ పైపులైన్ పనులకు భూమీ పూజ చేసి ప్రారంభించారు. చేపట్టిన పనులను నాణ్యతతో వేగవంతంగా పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులు, కాంట్రాక్టర్లను ఆదేశించారు. ఈ సందర్భంగా మేయర్ యాదగిరి సునీల్ రావు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వచ్చాక మా నూతన పాలకవర్గం లో వందల కోట్ల నిధులు తెచ్చి నగరాన్ని సుందరంగా



తీర్చిదిద్దామన్నారు. విలీన గ్రామాలు, శివారు ప్రాంతాల డివిజన్ల పై ప్రత్యేక దృష్టి పెట్టి ప్రజల సమస్యలు తీర్చేందుకు పెద్ద ఎత్తున నిధులు కేటాయించి ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని తెలిపారు. నగర వ్యాప్తంగా వివిధ ప్రాంతంలో శరవేగంగా నూతన కాలనీలు ఏర్పడి అభివృద్ధి పనులు చేయాలని ప్రజల నుండి చాలా డిమాండ్ వస్తుందన్నారు. ప్రజల నుండి వచ్చిన డిమాండ్ ప్రకారం నిధులు కేటాయించి సమస్యలు పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. అంతే కాకుండా నగరపాలక సంస్థ లో విలీనం చెందిన రేకుర్తి, ఆరేపల్లి, సీతారాంపూర్,అలుగునూర్, సదాశివ్ పల్లి, వల్లంపహాడు, తీగలగుట్టపల్లి, పద్మనగర్ 8 విలీన గ్రామాల డివిజన్ లలో దాదాపు చాలా అభివృద్ధి పనులు చేసినప్పటికీ కొత్త కొత్త కాలనీలు ఏర్పడుతున్నాయి కాబట్టి చాలా సమస్యలతో సరైన వసతులు లేక ప్రజలు ఇంకా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకోని గతంలోనే నిధులు కేటాయించి చాలా వరకు అభివృద్ధి పనులు చేశామని ప్రస్తుతం మరి కొన్ని అభివృద్ధి పనులు అభివృద్ధి దశలో ఉన్నట్లు తెలిపారు. గత తెలంగాణ ప్రభుత్వం లో నగరపాలక సంస్థ కు ముఖ్యమంత్రి హామీకి చెందిన నిధులు దాదాపు 700 కోట్ల రావడంతో చాలా వరకు అభివృద్ధి పనులు చేశామన్నారు. అంతే కాకుండా మాజీ మంత్రి ప్రస్తుత ఎమ్మెల్యే గంగుల కమలాకర్, మాజీ ఎంపీ వినోద్ కుమార్ ల సహకారం తో మళ్లీ 133 కోట్లు కూడ తెచ్చి వాటితో విలీన గ్రామాలతో సహా అన్ని డివిజన్ లలో అభివృద్ధి పనులు చేపట్టి కొనసాగిస్తున్నట్లు తెలిపారు. వేసవి కాలం పూర్తయ్యే లోగా నిధులు కేటాయించి టెండర్లు పూర్తైన అభివృద్ధి పనులన్ని పూర్తి చేసి నగరాన్ని మరింత సుందరంగా అభివృద్ధి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ అధికారులు, డివిజన్ కు చెందిన మహిళలు, పెద్దలు పాల్గొన్నారు.

## వధూవరులను ఆశీర్వదించిన

# ఎమ్మెల్యే దంపతులు

**కేసముద్రం మార్చి 1 (నినాదం న్యూస్):** కేసముద్రం మండలం ఇంటికన్నే గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు రజులపటి మల్లయ్య కూతురు రిసెప్షన్ కార్యక్రమానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన మహబూబాబాద్ శాసనసభ్యులు, మాజీ మున్సిపల్ చైర్మన్ డాక్టర్ భూక్యా ఉమా-మురళీ నాయక్ వారితోపాటు మండల పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు,పీసీసీ సభ్యులు దశ్రు నాయక్, మాజీ పి ఏ ఎస్ సి చైర్మన్ బండారు వెంకన్న, జిల్లా ఉపాధ్యక్షులు మహేందర్ రెడ్డి, మాజీ



సర్పంచ్ నారయ్య, అల్లం వెంకన్న,యువజన కాంగ్రెస్ నియోజవర్గ ఉపాధ్యక్షుడు అల్లం గణేష్,పాలేపక నాగరాజు, ఎస్టి సెల్ మండల అధ్యక్షుడు వెంకన్న, బదవత్ సుమన్, బొడ విక్కి, హరి కృష్ణ,యశ్వంత్ గౌడ్,తండా వెంకన్న, రమేష్, గ్రామ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు..

## నేటి జమ్మికుంట ప్రజాహిత పాదయాత్ర

# విజయవంతం చేయండి

**ముఖ్య అతిథి ఎంపీ బండి సంజయ్**

**కైలాసకోటి గణేష్ బిజెవైఎం జిల్లా అధికారి ప్రతినిధి**




**జమ్మికుంట, మార్చి 1( నినాదం న్యూస్):** బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ జమ్మికుంట పట్టణానికి ప్రజాహిత పాదయాత్ర లో భాగంగా నేడు రానున్నారని,ఈ కార్యక్రమా న్ని విజయవంతం చేయాలని కైలాసకోటి గణేష్ బిజెవైఎం జిల్లా అధికారి ప్రతినిధి అన్నారు.. ఈ పాదయాత్రలో పాల్గొనే ఎంపీ బండి సంజయ్ కేంద్రంలో బీజేపి ప్రభుత్వం ఏం చేసిందో ప్రజలందరికీ తెలియజేస్తారని అన్నారు.రాబోయే పార్లమెంట్ స్థానానికి కరీంనగర్ ఎంపీగా బండి సంజయ్ పోటీ చేయబోతున్నారని,దేశం సుభిక్షంగా ఉండాలంటే నరేంద్ర మోడీ మళ్ళీ ప్రధాని కావాలని అందుకోసం తెలంగాణ నుండి అధిక సంఖ్యలో ఎంపీ స్థానాలను గెలిపించాలని అన్నారు. అనంతరం బిజెవైఎం జమ్మికుంట మండల పట్టణ అధ్య క్షుడు రాచపల్లి ప్రశాంత్,ఓబీసీ మోర్చ పట్టణ అధ్యక్షుడు బూరుగు పెల్లి రాము మాట్లాడుతూ ప్రజాహిత యాత్రలో కార్యకర్తలు, నాయకులు,ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని చేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో శ్రీవర్ధి ప్రవీణ్, జార్క శ్రీనివాస్, దార కృష్ణ, బిజ్జిగిరి గణేష్, గట్టు శ్రీకాంత్ పాల్గొన్నారు..

## ఎక్సైజ్ సిఐ,ఎస్సైలను సన్మానించిన

# గీత కార్మిక సంఘం నాయకులు



**జమ్మికుంట మార్చి 1(నినాదం న్యూస్):** సాధారణ బదిలీల్లో భాగంగా జమ్మికుంట ఎక్సైజ్ సీఐ, ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన ఎక్సైజ్ సీఐ మాధవిలత,ఎస్సై సౌమ్యలను సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం నాయకులు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ మూడు మండలాల పరిధిలో ఉన్న గీత కార్మికుల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని,గీత కార్మికులకు ప్రమాదవశాత్తు ప్రమాదం జరిగినప్పుడు పై అధికారులతో మాట్లాడి ప్రమాద బారిన పడిన కార్మికునికి న్యాయం జరిగేలా కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమములో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మ్యాదగొని బుచ్చయ్య గౌడ్,జిల్లా అధికార ప్రతినిధి సర్వయ్య గౌడ్,జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లెర్ల కొమురయ్య గౌడ్,యూత్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్,కోశాధికారి వీరస్వామి గౌడ్,జమ్మికుంట మండల అధ్యక్షుడు పూదరి విజయ గౌడ్,ఇల్లంతకుంట మండల అధ్యక్షుడు దేవేందర్ గౌడ్,వీణవంక మండల అధ్యక్షుడు దొమ్మటి రాజమౌళి గౌడ్,సొసైటీ సభ్యులు,గౌడసంఘం నాయకులు పాల్గొన్నారు.

